

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 13, జూలై 2025 16 పేజీలు


లంచగొండి ఉద్యోగులపై ఏసిబి

# కన్ను



6 నెలల్లో 10 కేసులు ఫైల్

8కోట్ల నగదు పట్టివేత.. రవాణాశాఖలో ఎక్కువ మొత్తం నగదు..







లంచ గొండి అవతారం ఎత్తిన ప్రభుత్వ ఉద్యోగులపై వరంగల్ అవినీతి నిరోధక శాఖ కన్ను పడింది. 6నెలల్లోనే 10కేసులు నమోదు చేశారు. ఉద్యోగం వచ్చే దాకా ఒక బాధ ఉద్యోగం వచ్చాక మరో బాధ. చేస్తున్న ఉద్యోగానికి ప్రభుత్వం జీతం ఇస్తున్న అది చాలాదు అన్నట్టు సామాన్య ప్రజల నుండి ఉద్యోగస్థులు లంచాలు తీసుకోవడం పరపాటీ అయ్యింది.

2లో..

హన్మకొండ బ్యూరో ప్రభాతవార్త

ఏ చిన్న పని కావాలన్నా లంచం ఇచ్చుకోవాల్సిందే. సామాన్య మధ్యతరగతి, పేద ప్రజలు లంచాలు ఇచ్చుకోలేక అప్పులు చేసి మరి లంచాలు ఇచ్చుకోవాల్సిన పరిస్థితి. 6నెలలుగా 10 కేసులుగత 6 నెలలుగా అవినీతి నిరోధక శాఖ వరంగల్ జిల్లాలో 10 కేసులు నమోదు చేశారు. అందులో రవాణా శాఖ అధికారుల వాటా చాలా పెద్దగా ఉంది.

ఆషాఢ గోరింట.. పండింది...





# రచేతులు అదుర్స్

అతివల మనసు దోచుకుంటున్న గోరింటాకు.. ఆసక్తి చూపుతున్న యువతులు, మహిళలు.. కాటారం మంథని రోడ్డులో మహిళల వేడుకలు ఘనం సాంప్రదాయానికి నిలువుటద్దంగా నిలిచిన కాటారం మహిళలు.. చూపరులను ఆకట్టుకున్న గోరింటాకు వేడుక..

కాటారం, జూలై 12, ప్రభాతవార్త : అందానికి, ఆనందానికి ప్రతీకగా నిలుస్తోంది గోరింటకు.. వివాహాలు, శుభకార్యాలు, పండుగలకు అతివల చేతుల్లో మెరిసిపోతుంది.. మెహందీ పెట్టుకోవడం సాంప్రదాయంగా మారిపోయింది.. ఎన్నో రకాల కోన్స్ లభిస్తుండగా, బ్యూటీ పార్లర్లలో కూడా వివిధ రకాల డిజైన్లు చేతులపై వేస్తున్నారు.. కొత్త పెళ్ళి కూతుర్లను వివిధ రకాల డిజైన్లతో మురిసి పోయే విధంగా ముస్తాబు చేస్తున్నారు. ఆషాఢ మాసంలో అతివలు గోరింటాకు పెట్టుకునే ఆనవాయితీ మాత్రం ఇంకా కొనసాగుతోంది.

2లో

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

## అటవీశాఖ ఆధ్వర్యంలో కాటారం, చిదినేపల్లిలో వన మహోత్సవం

కాటారం, జూలై 12, ప్రభాతవార్త : మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని అటవీశాఖ కాటారం, యామన్ పల్లి డిప్యూటీ రేంజ్ అధికారులు హెచ్.సురేందర్, జే.శ్రీనివాస్ లు అన్నారు. శనివారం వన మహోత్సవంలో భాగంగా అటవీ అధికారులచే కాటారం గ్రామపంచాయతీ, చిదినేపల్లి గ్రామపంచాయతీ, ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటారు.



2లో

## ఆధునిక వ్యవసాయానికి కేరఫ్ " మన అగ్రిటేక్"...

మన అగ్రిటెక్ సేవలు భేష్... రైతులకు నాణ్య మైన పనిముట్లు...

మన అగ్రిటెక్‌ను సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారులు





2లో

వరంగల్ ఎనమాముల మార్కెట్ లో ఆధునిక వ్యవసాయ పరికరాలతో నెలకొల్పబడిన మన అగ్రిటెక్ సంస్థ ను శనివారం వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారిని అనురాధ సందర్శించారు. ఈ సందర్భంగా మన అగ్రిటెక్ లో ఏర్పాటు చేసిన ఒక్కో స్టాల్స్ ను జిల్లా వ్యవసాయ అధికారులు అనురాధ మరియు వారి బృందం వీకించారు.

హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త

# లంచగొండి ఉద్యోగులపై ఏసిబి కన్ను...

## 6 నెలల్లో 10కేసులు ఫైల్... 8కోట్ల నగదు పట్టివేత.... రవాణాశాఖలో ఎక్కువ మొత్తం నగదు..

**హన్మకొండ బ్యూరో.జులై 12.ప్రభాతవార్త**

లంచ గొండి అవతారం ఎత్తిన ప్రభుత్వ ఉద్యోగులపై వరంగల్ అవినీతి నిరోధక శాఖ కన్ను పడింది. 6నెలల్లోనే 10కేసులు నమోదు చేశారు.ఉద్యోగం వచ్చే దాకా ఒక బాధ ఉద్యోగం వచ్చాక మరో బాధ. చేస్తున్న ఉద్యోగానికి ప్రభుత్వం జీతం ఇస్తున్న అది చాలాదు అన్నట్టు సామాన్య ప్రజల నుండి ఉద్యోగస్థులు లంచాలు తీసుకోవడం పరిపా టీ అయ్యింది. ఏ చిన్న పని కావాలన్నా లంచం ఇచ్చుకోవాల్సిందే. సామాన్య మధ్యతరగతి, పేద ప్రజలు లంచాలు ఇచ్చుకోలేక అప్పులు చేసి మరి లంచాలు ఇచ్చుకోవాల్సిన పరిస్థితి. 6నెలలుగా 10 కేసులుగత 6 నెలలుగా అవినీతి నిరోధక శాఖ వరంగల్ జిల్లాలో 10 కేసులు నమోదు చేశారు. అందులో రవాణా శాఖ అధికారుల వాటా చాలా పెద్దగా ఉంది. 1.ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ నుండి ఒకరు.2. పంచాయితీ రాజ్ డిపార్ట్మెంట్ నుండి ఇద్దరినీ 3. రెవెన్యూ డిపార్ట్మెంట్ లో ఒక్కరు.4. రేజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ లో ఒకరు.5. రవాణాశాఖ లో ఇద్దరు.6. పోలీస్ శాఖ లో ఒక్కరు.7. విద్యుత్ శాఖ లో ఒక్కరు.8. రోడ్స్ అండ్ బిల్డింగ్ లో ఒక్కరు. మొత్తం 10మంది ప్రభుత్వ ఉద్యోగస్థులను ఏ సి భీ అధికారులు పట్టుకొని కేసులు నమోది చేసినట్లు అవినీతి నిరోధక శాఖ డిప్యూటీ సూపెరండెంట్ అఫ్ పోలీస్ సాంబయ్య తెలిపారు. కర్రీ జగదీశ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తోర్రు ర్ నుండి 2లక్షల నగదు పట్టుకున్నారు.రవాణాశాఖ డిప్యూటీ కమీషనర్ పుప్పాల శ్రీనివాస్ నుండి 5కోట్ల పై చిలుకు పట్టుకోగ, పంచాయితీ రాజ్ నుండి కంకణాల రమేష్ ఏ ఈ ను 10 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. రిజిస్ట్రేషన్ శాఖ సబ రిజిస్టర్ పర్వతం రామకృష్ణ అయన



అసిస్టెంట్ ఆడునూరి రమేష్ 20వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు.మండల రెవెన్యూ ఇన్సపక్టర్ చీకటి వినీత్ కుమార్ 26 వేలు లంచం తీసుకుంటుండగా,మొహమ్మద్ గౌస్ పాషా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ నుండి రెండు కోట్ల కు పైగా, పంచాయతీరాజ్ శాఖ సుధాకర్ నుండి 20000 లంచం తీసుకుంటుండగా, రోడ్స్ అండ్ బిల్డింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిలక పాటీ హుస్సేన్ 13 లక్షల లంచం తీసుకుంటూ ఉండగా, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ గొర్ల పనిని 15,000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. లంచ్ అవతార్లకు ఏసీబీ అధికారులు సవాల్ గా మారారు. లంచం తీసుకుంటే ఉపేక్షి ంచేది లేదని అవినీతి నిరోధక శాఖ డిప్యూటీ సూపర్డెంట్ హెచ్చరించాడు. ఎంతటి వాడినైనా చట్టరీత్య శిక్షపడేలా తమ శాఖ పనిచేస్తుందని తెలిపారు.

# ఆధునిక వ్యవసాయానికి కేరఫ్ " మన అగ్రిటేక్"...

## మన అగ్రిటెక్ సేవలు భేష్... రైతులకు నాణ్య మైన పనిముట్లు... మన అగ్రిటెక్ ను సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారులు.

**హన్మకొండ బ్యూరో.జూలై 12.ప్రభాత వార్త**

వరంగల్ ఎనమాముల మార్కెట్ లో ఆధునిక వ్యవసాయ పరికరాలతో నెలకొల్పబడిన మన అగ్రిటెక్ సంస్థ ను శనివారం వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారిని అనురాధ సందర్శించారు.ఈ సందర్భంగా మన అగ్రిటెక్ లో ఏర్పాటు చేసిన ఒక్కో స్టాల్స్ ను జిల్లా వ్యవసాయ అధికారులు అనురాధ మరియు వారి బృందం వీక్షి ంచారు.ఈ సందర్భంగా సంస్థ అధినేత పాషికంటి రమేష్ స్టాల్స్ లో ఏర్పాటు చేసిన ఆధునిక వ్యవసాయ పరికరాలను వాటి పనితీరును క్లుప్తంగా వారికి వివరించారు...ఆధునిక వ్యవసాయంలో రైతులకు మన అగ్రిటెక్ ద్వారా గత 8 సంవత్సరాలుగా రైతులకు అందిస్తున్న సేవలను ఛాయాచిత్రాల ద్వారా వారికి వివరించారు.రైతుల కోసం మన అగ్రిటెక్ ద్వారా ఎన్నో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ఆధునిక వ్యవసాయం పట్ల వారికి పూర్తి అవగాహన కల్పిస్తూ వారికి కావాల్సిన పరికరాలను ఎలాంటి లాభాపేక్ష లేకుండా దళారులు దరిచేరకుండా నేరుగా రైతులకు అందించాలానే సంకల్పంతో ముందుకు వెళ్తున్నామన్నారు.మునుముందు తాము అందిస్తున్న ఆధునిక వ్యవసాయ పరికరాలకు రైతులకు కావాల్సిన సబ్సిడీ కల్పించి



తోడ్పాటునందిచాలని మన అగ్రిటెక్ అధినేత పాషికంటి రమేష్ కోరారు.ఈ సందర్భంగా జిల్లా అధికారి సానుకూలంగా స్పందించారు.సంస్థలో ఉన్న ఉద్యోగులు అందరూ చూసిన జిల్లా అధికారి రైతులకు కావాల్సిన అన్ని రకాల పరికరాల పట్ల పూర్తి అవగాహన కల్పిస్తూ రైతులకు తోడ్పాటునందించాలని కోరారు.అగ్రిటెక్ ద్వారా అందిస్తున్న సేవల పట్ల అధికారులు అధినేత పాషికంటి రమేష్ అభినందించారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

## అటవీశాఖ ఆధ్వర్యంలో కాటారం, చిదినేపల్లిలో వన మహోత్సవం

***కాటారం, జూలై 12, ప్రభాతవార్త***

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని అటవీశాఖ కాటారం, యామన్ పల్లి డిప్యూటీ రేంజ్ అధికారులు హెచ్.సురేందర్, జే.శ్రీనివాస్ లు అన్నారు. శనివారం వన మహోత్సవంలో భాగంగా అటవీ అధికారులచే కాటారం గ్రామపంచాయతీ, చిదినేపల్లి గ్రామపంచాయతీ, ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జవారు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలని, తల్లిని ఎంత ప్రేమగా చూస్తామో ఆ మొక్కను కూడా ఆ విధంగానే చూసి ఐదు వృక్షాలుగా ఏర్పడడానికి కృషి చేయాలని అన్నారు. చెట్లు ప్రగతికి మెట్లు అని, ప్రతి గ్రామంలో మొక్కలు నాటి వృక్షాలుగా ఏర్పడితే పర్యావవరణాన్ని కాపాడి వర్షాలు సమృద్ధిగా పడతాయని అన్నారు. అడవులను సంరక్షించి వాటిని కాపాడే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని, అడవులలో మొక్కలు నాటితే అవి వృక్షాలుగా ఏర్పడి పర్యావరణాన్ని కాపాడడమే కాకుండా అవి మనిషి మనుగడను కాపాడుతుందని అన్నారు. కార్యక్రమంలో దామెరకుంట, చింతకాని సెక్షన్ అధికారులు పోడేటి చంద్రశేఖర్, ఏ.అర్చన, కాటారం, చింతకాని, యామనపల్లి, గూడూరు, ప్రతాపగిరి బీట్ అధికారులు ఎం.రాజేందర్, ఏ.అశోక్, కే.సంజీవ్, జయలక్ష్మి, ఎండి. మొయినోద్దీన్, కాటారం పంచాయతీ కార్యదర్శి షఫీర్ ఖాన్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# అరచేతులు అదుర్స్

*గోరింట.. పండింది... అరచేతిలో అందం..*

*అతివల మనసు దోచుకుంటున్న గోరింటాకు (మైదాకు)*

*ఆసక్తి చూపుతున్న యువతులు, మహిళలు..*

*కాటారం మంథని రోడ్డు మహిళలు గోరింటాకు వేడుకలు ఘనం*

*సాంప్రదాయానికి నిలువుటద్దంగా నిలిచిన కాటారం మహిళలు..*

*చూపరులను ఆకట్టుకున్న గోరింటాకు వేడుక..*

**కాటారం, జూలై 30, ప్రభాతవార్త :**

అందానికి, ఆనందానికి ప్రతీకగా నిలుస్తోంది గోరింట (మైదాకు)... వివాహలు, !! శుభకార్యాలు, పండుగలకు అతీవల చేతుల్లో మెహందీ.... మెరిసిపోతుంది.. మెహందీ పెట్టుకోవడం సాంప్రాదాయంగా మారిపోయింది.. ఎన్నో రకాల కోన్స్ లభిస్తుండగా, బ్యూటీ ఫార్లలో కూడా వివిధ రకాల డిజైన్లు చేతులపై వేస్తున్నారు.. కొత్త పెళ్ళి కూతుర్లను వివిధ రకాల డిజైన్ల మెహందీతో మురిసి పోయే విధంగా ముస్తాబు చేస్తున్నారు. ఆషాఢ మాసంలో అతివలు గోరింటాకు పెట్టుకునే ఆనవాయితీ మాత్రం ఇంకా కొనసాగుతోంది. కాటారం మండల కేంద్రంలోని మంథని రోడ్డు వైపున గల పలువురు మహిళలు మెహందీ (గోరింటాకు పెట్టుకోవడం) వేడుకను శనివారం నిర్వహించు కోవడంపై ఖిప్రభాతవార్తఖి పూర్తి వివరాలు సేకరించింది. ఈవేడుకలలో మహిళలు సందడి చేసి చూపరులను ఆకట్టుకున్నారు. గోరింటా వండింది.. కొమ్మా లేకుండా.. ఈపాట గతంలో ఓసినిమా లో వినుంటాం. ఈపాటలో ప్రామాణికం ఎంత ఉందో తెలియదు కానీ ఆషాడంలో అతివలు గోరింటాకు పెట్టుకునే ఆనవాయితీ మాత్రం ఇంకా కొనసాగుతుంది. సాధారణంగా మహిళలు సౌందర్యానికి ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తుంటారు. ముఖ సౌందర్యంతో పాటు చేతులు, కాళ్ళను కూడా సింగారించుకుంటారు. ఆషాఢంలో అయితే గోరింటాకు పెట్టుకుంటారు. ప్రస్తుత పరిస్థితుల్లో గోరింటాకు చెట్లు కనుమరుగవుతున్నాయి. గ్రామాల్లో అరుదుగా కనిపిస్తున్నాయి. దీంతో చేతులకు మైదాకు స్థానంలో రంగు ఖికోన్ఖిలు అందుబాటులోకి వచ్చాయి. అందమైన, ఆకర్షణీయమైన ఢీజైన్లతో చేతులనుసింగారించుకోవచ్చు. ప్రత్యేకతలెన్నో...ఆషాఢ మాసాన్ని పురణాల ప్రకారం శూన్యమాసంగా పిలుస్తారు. ఈమాసంలో ఎలాంటి శుభకార్యాలు, ఇతర ఏరకమైన కొత్త పనులకు శ్రీకారం చుట్టరు. ఇదే మాసంలో పార్వతీదేవి చేతులకు మైదాకు పెట్టుకుందనేది నానుడి. అప్పటి నుంచి ప్రతి ఆషాఢ మాసంలో మహిళలు చేతులకు మైదాకు పెట్టుకుంటారు. మైదాకు మంచిగా పండితే మంచి మొగుడొస్తాడనే నానుడి కూడా ప్రచారంలో ఉంది. మైదాకు పెట్టుకున్న మహిళల చేతులు బాగా పండితే రుతు క్రమంలో మార్పులు యాధాస్థితికి చేరుకుంటాయని అంటారు. నాడీ వ్యవస్థ సక్రమంగా పని చేస్తుందని పండితులు చెబుతున్నారు.ఉపయోగాలెన్నో...వైజ్ఞానికం, వైద్యశాస్త్రం ప్రకారం మైదాకు(గోరింటాకు) ఏడాదికి ఒకమారు పెట్టుకుంటే మంచిది. వేసవి అనంతరం వచ్చే వర్షకాలంతో మహిళల శరీరాల్లో అనేక రకాలైనా మార్పులు చోటుచేసుకుంటాయి. అందుకే ఆషాఢ మాసంలో ఒకమారు చేతులకు గోరింటాకు పెట్టుకుంటే రుతుక్రమంతో పాటు ఎలాంటి బ్యాక్టీరియానైనా తట్టుకునే శక్తి పెరుగుతుందని వైద్యశాస్త్రం చెబుతోంది. మెదడులోని నాడీ వ్యవస్థ అరచేతికి అనుసంధానంగా ఉంటుంది. చేతి వేళ్ళకు.. అరచేతి భాగంలో మైదాకు పెట్టుకుంటే ఇతర రోగాలు ధరిచేరవని సూచిస్తున్నారు. అంతేగాకుండా శరీరంలో ఉన్న వేడిమిని కూడా తొలగిస్తుందని పలువురు తెలుపుతున్నారు. శనివారం కాటారం మంథని రోడ్డు వైపున నిర్వహించిన గోరింటాకు వేడుకల్లో మహిళలు అయిత శకుంతల, బొమ్మ సరోజన, జాడి మహేశ్వరి, బెల్లంకొండ స్వరూప, బొమ్మ దీపిక, బి.మంజుల, గైని తేజ శ్రీ, సిహెచ్. రేణుక, హెచ్.మంజుల, ఎండి హన్షు, బి.మోనిక, శిరీష, వినోద, లత, మంత్రి స్వరూప, కౌసల్య, రిజ్వాన, సుజాత, ఈశ్వరి, అంజలి, లక్షీ ్మ, రజిత, సరిత, కళావతి తదితరులు పాల్గొన్నారు.





# చిట్యాల లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

చిట్యాల, జూలై 12 ప్రభాతవార్త;

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీ మేరకు బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నీ అంబేద్కర్ సెంటర్ వద్ద శనివారం సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా లు వేచి నినాదాలు చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి హాజరై మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తుందని స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచి ప్రభుత్వ చిత్తశుద్ధిని



చాటుకుందని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కులస్తులంతా పార్టీని ఆదరించి అత్యధిక సీట్లను గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, రాష్ట్ర కార్యదర్శి ఇంగిలి జ్యోతి రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్, నాయకులు గుండెపు రెడ్డి రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ పుల్లూరి రమాదేవి సతీష్, మాజీ ఎంపీటీసీ దబ్బేట అనిల్, సీనియర్ నాయకులు ఆరెపల్లి మల్లయ్య, నాయకులు నరసింహనాములు, సదానందం, గుర్రపు అశోక్, నరసయ్య, చిలుముల రాజమోళి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మట్టికే రవీందర్, వికలాంగుల సంక్షేమ శాఖ మండల అధ్యక్షులు పిట్టల సాంబయ్య, జూకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు సంతోష్, నాయకులు గోపగాని కొమరయ్య, కొక్కుల రమేష్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు హర్షనీయం..

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు


భూపాలపల్లి, జూలై 12, ప్రభాతవార్త :

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు హర్షనీయమని, కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో బీసీలకు 42!! రిజర్వేషన్లను అమలు చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి, టపాసులు కాల్చి , మిఠాయిలు తినిపించుకుని సంబురాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జీఎస్సార్ పాల్గొన్నారు. అనంతరం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి, మీడియాతో మాట్లాడారు. సామాజిక న్యాయంతోనే అభివృద్ధి సాధ్యమని బలహీన వర్గాల హక్కుల కోసం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. ఎన్నికల ప్రణాళికలో కామారెడ్డి డిక్లరేషన్ లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ తెర మీదకు తీసుకోవచ్చామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కులగన చేపట్టి రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలోప పట్టణ అధ్యక్షుడు దేవన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్పం కిషన్ బుర్ర కొమురయ్య, క్యాతరాజు సాంబమూర్తి, దాట్ల శ్రీను, కురిమిళ్ళ శ్రీను, తోట రంజిత్, గురిజాల రవి, బుర్ర అనిల్ గౌడ్, కంచర్ల సదానందం, పద్మ కోమల స్వామి కేతిరి సుభాష్ మాజీ కౌన్సిలర్లు, బిసి సంఘ నాయకులు, కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు





# సింగరేణి జిఎం ఆఫీస్ ముందు ధర్నా

## 25వ వార్డులో రోడ్డుకు అడ్డంగా తీసిన కాలువను పూడ్చాలి

## సిపిఐ పార్టీ 25వ వార్డ్ ఇంచార్జ్ క్యాతరాజు సతీష్

భూపాలపల్లి, జూలై 12, ప్రభాతవార్త:



స్థానిక కారల్ మార్క్స్ కాలనీ 25 వార్డులో ఉన్న సింగరేణి స్కూల్ 6వ గని మధ్యలో ఉన్న రోడ్డుకు అడ్డంగా సింగరేణి యాజమాన్యం తీసిన కాలువను వెంటనే పూడ్చాలని 25వ వార్డు కాలనీవాసులు జిఎం ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్ పాల్గొని సంఘీభావం తెలిపి అనంతరం జిఎం పర్సనల్ మేనేజర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితం నుండి కాలనీ ప్రజల సౌలభ్యం కోసం ఏర్పాటు చేసుకున్న రహదారిని అర్ధాంతరంగా మూసివేయడం తగదని అన్నారు స్కూలుకు వెళ్లే పిల్లలకు 6 ఇంక్లైన్ గణికి వెళ్లే కార్మికులకు.. అదేవిధంగా కాలనీ వాసుల కోసం నిర్మించిన సులబ్ కాంప్లెక్స్ కి అనేక అవసరాల కోసం ఏర్పాటు చేసుకున్న రహదారిని ఏదో స్టాకు చూపి మూసివేయడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.. గత కొన్ని సంవత్సరాలుగా లేని అభ్యంతరం ఇప్పుడెందుకు వచ్చిందో చెప్పాలన్నారు.. ప్రజల సౌలభ్యం కోసం ఏర్పాటు చేసుకున్న ఈ రోడ్డులో గత స్పీకర్ సిసి రోడ్ వేయించడం జరిగింది అన్నారు అప్పటినుండి ఆ రోడ్డుపై నిత్యం వందలాదిమంది ప్రయాణం కొనసాగిస్తున్నారన్నారు.. రోడ్డుకిరువైపులా చెట్లు ఉండడం మూలాన.. ఆ చెట్టు గుబురుగా పెరగడం జరిగిందన్నారు.. దాన్ని పరిశుభ్రం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని దాన్ని పరిశుభ్రం చేయకుండా చెత్త చెదారం తొలగించకుండా ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేసుకున్న రోడ్డును అర్ధాంతరంగా మూసివేయడం అన్యాయం అన్నారు.. ప్రజల సౌకర్యం కోసం పాటుపడాల్సిన అధికారులు ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే ఏంటని అన్నారు వెంటనే సింగరేణి యాజమాన్యం ఆ గుంతను పూడ్చి రోడ్డును పునరుద్ధరించాలని కోరారు ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి, మెండు రవి, పల్లెర్ల రాజు, బుర్ర మహేష్, సక్రు, చంద్రయ్య, వెంకన్న, సురేష్, వెంకటేష్, మట్టి కృష్ణతోపాటు కాలనీ వాసులు పాల్గొన్నారు..

# జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## బదిలీ అధికారికి సన్మానం

భూపాలపల్లి, జులై 12, ప్రభాతవార్త



సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో కొత్తగూడెం డైరెక్టర్ పి అండ్ పి కార్యాలయానికి ఎస్ ఓ టు డైరెక్టర్ గా బదిలీ పై వెళ్తున్న కేటీకే 6వ గని మేనేజర్ రామ్ భరోస్ మెహతో గారిని ఘనంగా సన్మానించిన ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి. జిఎం గారు మాట్లాడుతూ రామ్ భరోస్ మెహతో కే టి కే 6వ గని మేనేజర్ గా చాలా సేవ చేశారని, ఉత్పత్తి ఉత్పాదకతలను చాలా వరకు మెరుగు చేశారని, ఆయన లేని లోటు భూపాలపల్లి ఏరియాకు లోటు కలుగుతుందని జిఎం పేర్కొన్నారు. ఉద్యోగులతో చాలా సౌమ్యం గా వ్యవహరించి వారితో భూపాలపల్లి ఏరియా లో నే కేటీకే 6వ గని అభివృద్ధి పథంలో నడిపించడానికి రామ్ భరోస్ మెహతో గారు చాలా కృషి చేశారని తెలిపారు. ఉద్యోగులకు ఉత్పత్తి ఉత్పాదకతల పై ఎప్పటికప్పుడు చర్చించి వారి నుండి సలహాలు సూచనలు తీసుకుని ఉత్పత్తి పెంచడానికి చొరవ తీసుకునే వారని తెలిపారు .బదిలీ అనేది సహజమని ఎక్కడికి వెళ్లినా సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం కవింద్ర, ఏరియా ఇంజనీర్ ఎర్రన్న, ఏజీఎం జ్యోతి, ఏజీఎం సివిల్ రవి కుమార్, ఏజెంట్ 1 గ్రూప్ రవీందర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ప్రసాద్, డీజీఎం ఫైనాన్స్ సురేఖ, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

రేగొండ జూలై 12 ప్రభాతవార్త :



ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన కుటుంబాలకు జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మున్నూరు కాపు కుటుంబసభ్యుల సహకారంతో మండలం లోని బాగిర్తిపేట మున్నూరు కాపు కులానికి చెందిన తండ్రి కొడుకులు సూర లింగయ్య అతని కుమారుడు సుర రాజయ్య కేవలం ఒక వారం వ్యవధిలో అనారోగ్యంతో మృతి చెందారు.ఈ నిరుపేద కుటుంబానికి 50 కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యవసర సరుకులను సంఘం సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా మున్నూరు కాపు కుటుంబ సభ్యులు కౌటం రవి పటేల్,గుమ్మడి ప్రదీప్ పటేల్, గండు రమేష్ పటేల్,అనంతుల సంపత్ పటేల్, సంకటి రవి పటేల్, కోసరి రాజు పటేల్, చల్ల సతీష్ పటేల్ మరియు బాగిర్తిపేట గ్రామ మున్నూరు కాపు కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

## గణపురం ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్

గణపురం జూలై 12 ప్రభాత వార్త



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీంద్రా నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రానికి వచ్చిన వారికి భూపాలపల్లి జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు బూరుగు రవి డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీంద్ర నాయక్ ను ఘణంగా సన్మానించినారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉన్న హెల్త్ అసిస్టెంట్, ఫార్మసిస్టులను, ల్యాబ్ టెక్నీషియన్లను రెగ్యులర్ అయిన వారందరినీ సర్వీస్ రెగ్యులరైజేషన్ గురించి కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని తెలిపారు.సకాలంలో జీతాలు ఇవ్వాలని వినతి పత్రాన్ని అందజేశారు. భూపాలపల్లి జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు బూరుగు రవి, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి దశరథ రామారావు,మురళీధర్ రెడ్డి, టి సత్యనారాయణ, శ్రీదేవి జమాలుద్దీన, హెల్త్ అసిస్టెంట్లు కాపర్తి రాజు, పరమేశ్వర్, గోపి, సుధీర్ ,సతీష్ ,వేణు ,ల్యాబ్ టెక్నీషియన్ రజిత పాల్గొన్నారు




# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## చింతకానిలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

*కాటారం, జూలై 12, ప్రభాతవార్త*

కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఉపకేంద్రం చింతకాని గ్రామంలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మోనిక ఆదేశాల మేరకు వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. గ్రామంలో ప్రతి శుక్రవారం, మంగళవారం తప్పకుండా డ్రైడేలు నిర్వహించుకోవాలని అవగాహన కల్పించి గ్రామంలో డ్రైడే నిర్వహించారు. వైరల్ ఫీవర్ గురించి తెలియజేశారు. ఈ వైరల్ ఫీవర్ గాలి ద్వారా ఒకరి నుండి ఒకరికి సోకుతుందని తెలియజేశారు. కొన్నిసార్లు శ్వాస నాలాల ద్వారా నుండి కూడా వస్తుందని, కలుషిత ఆహారం తీసుకున్నప్పుడు కూడా వస్తుందన్నారు. కావున పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదని అన్నారు. ఇంటి పరిసరాల పరిశుభ్రత తప్పకుండా చూసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత కూడా అవసరం అని అన్నారు. ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా లేనట్లయితే వైరల్ ఫీవర్, చికెన్ గునియా డెంగ్యూ, మలేరియా, కలరా లాంటి వ్యాధులు వస్తాయన్నారు. పరిసరాలుగా పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్య శిబిరంలో ఎంఎల్ హెచ్ పి డాక్టర్ గీత, ఆరోగ్య విస్తరణ అధికారి ఏ స్వామి, హెల్త్ సూపర్వైజర్ సరళ, హెల్త్ అసిస్టెంట్స్ సమ్మయ్య, సిహెచ్ సరోజన, ఆశా కార్యకర్తలు లక్ష్మి ృ, నాగమణి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవు

**గ్రామాల్లో నూతన వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి..**

**యువత మత్తుకు బానిస కావద్దు..**

**కాటారం డిఎస్పి సూర్యనారాయ**

**అన్నారం గ్రామంలో పోలీసుల కార్డెన్ సర్చ్**

*కాళేశ్వరం, జూలై 12, ప్రభాతవార్త*



కాళేశ్వరం పోలీస్ ఆధ్వర్యంలో అన్నారం గ్రామంలో కాటన్ సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా వాహన పత్రాలను తనిఖీ చేసి సరైన వాహన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. అంతేకాకుండా పెండింగ్ చలానా ఉన్న వహనాలను క్లియర్ చేపించారు. అంతేకాకుండా అన్నారం గ్రామ ప్రజలతో కాటారం డిఎస్పి సూర్యనారాయణ, మహాదేవపూర్ సిఐ రామచంద్రరావు, కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డిలు గ్రామ ప్రజలతో సమావేశమై గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూసుకోవాలని, అలాంటి కార్యక్రమాలు జరిగితే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని, గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చిన వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని అన్నారు. ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు సహకరించకుండా ప్రజలందరూ ఉండాలని ఈ సందర్భంగా కాటారం డిఎస్పీ సూర్యనారాయణ, మహాదేవపూర్ సిఐ రామచంద్రరావు, కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి లు తెలియజేశారు. కార్డెన్ సెర్చ్ లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగుల హక్కుల కోసం పోరాటం ఆగదు

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్**

*మహాదేవపూర్, జూలై 12, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండల కేంద్రంలో సోమవారం వికలాంగుల హక్కుల కోసం జిల్లా అధ్యక్షులు వంశి గౌడ్ రానున్న తరుణంలో మండలంలో ఉన్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మహాదేవపూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ శనివారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సురేష్ మాదిగ మాట్లాడుతూ..తమ సమస్యలపై ప్రభుత్వం ఇచ్చిన మాటను మార్చిన క్రమంలో మరో పోరాటంలో సిద్ధం కావడానికి ఆ రోజున మండల కమిటీ నిర్మాణం చేసి వికలాంగులకు రూ.6000 వృద్ధులు, వితంతువులకు 4వేల పింఛన్ ఇవ్వాలని మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండలంలోని వృద్ధులు, వికలాంగులు, వితంతువులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని ఏర్పాటు చేసి మండల సమావేశాన్ని ఎన్నుకోవాలన్నారు. మనకోసం పోరాటం చేయాల్సిందిగా వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పిలుపునిస్తున్నాం అని బెల్లంపల్లి సురేష్ పేర్కొన్నారు. వికలాంగుల హక్కుల కోసం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వారికి అండ దండగా ఉంటారని పిలుపునిచ్చారు.

# విజయవంతం చేయాలి

*నడిగూడెం, జూలై 12, ప్రభాతవార్త:*

రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కె. రామ చందర్రావు ఈనెల 14న సూర్యాపేట జిల్లా పర్యటనకు వస్తున్నందున విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు కోరారు. రాష్ట్ర అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారిగా జిల్లాకు వస్తున్నందున పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షుడికి ఘన స్వాగతం పలకాలని మండల బిజెపి అధ్యక్షుడు బండారు వీరబాబు కోరారు. ఆయన నాయకత్వంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి మెజార్టీ సర్పంచులు, ఎంపీటీసీ స్థానాలను గెలుచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇచ్చిన హామీ నిలుపుకున్న ప్రభుత్వం

*నడిగూడెం, జూలై 12, ప్రభాతవార్త:*

బీసీలకు 42!! రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేసేలా క్యాబినెట్ ఆమోదించటం హర్షనీయమని ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీ నిలుపుకుందని రామచంద్రాపురం సింగిల్ విండో చైర్మన్ గోసుల రాజేష్, కాంగ్రెస్ నాయకులు మొక్క బిక్షపతి, సోమయ్య అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు ఎక్కువ శాతం మంది పోటీ చేసే అవకాశం కలుగుతుందని తద్వారా ప్రజాసేవ చేసే అవకాశం దొరుకుతుంది అన్నారు. 42!! రిజర్వేషన్లు కల్పించే ఘనత కాంగ్రెస్కు దక్కుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తూ ప్రభుత్వము ప్రజా ఆదరణ పొందుతుంది అన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుని పర్యటనను విజయవంతం చేయాలి

*కోదాడ జులై 12 , ప్రభాతవార్త:*

ఈనెల 14వ తేదీన రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు సూర్యాపేట జిల్లా కేంద్రంలో పర్యటించనున్న సందర్భంగా వారి పర్యటనను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వ రరావు, జిల్లా ప్రభారీ రాజమోళి పిలుపునిచ్చారు. శనివారం పార్టీ ముఖ్య నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 14న ఎన్ రామచంద్ర రావు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నియామకం అయిన తర్వాత మొదటిసారి వారి సొంత ప్రాంతం అయిన సూర్యాపేట జిల్లాకు విచ్చేయుచున్న సందర్భంగా నాయకులు కార్యకర్తలు. ప్రతి పోలింగ్ బూత్ నుండి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు తరలివచ్చి రాష్ట్ర అధ్యక్షుని పర్యటనను విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, రాష్ట్ర నాయకులు కనగాల వెంకటరామయ్య, నూనె సులోచన, కడియం రామచంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, హనుమంతరావు, ఓరుగంటి కిట్టు, జిల్లా జనార్ధన్ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు



# నిస్వార్థ కమ్యూనిస్టు యోధుడు నారాయణరావు

*నడిగూడెం, జూలై 12, ప్రభాతవార్త:*



చిలుకూరు మండల కేంద్రానికి చెందిన సిపిఐ నేత , తెలంగాణ సాయుధ పోరాట యోధుడు , విప్లవ ధీరుడు, నిస్వార్థ కమ్యూనిస్టు యోధుడు దొడ్డ నారాయణరావు మృతి చాలా బాధాకరమని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. శనివారం నారాయణరావు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ, దొడ్డ నారాయణ రావు నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడ్డ మహోన్నతమైన వ్యక్తి అని 1940 వ దశాబ్దంలో నిజాం నవాబు కు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు , పోరాట పటిమగల వీరుడు , సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు ఉమ్మడి నల్గొండ జిల్లా సిపిఐ మాజీ కార్యదర్శి , చిలుకూరు మాజీ ఎంపీపీ దొడ్డ నారాయణరావు ప్రజాసేవకే జీవితం అంకితం చేసిన వ్యక్తి నారాయణరావు అని అన్నారు మండల అభివృద్ధిలో నారాయణరావు పాత్ర కీలకమన్నారు . గ్రామ సర్పంచిగా, ఎంపీపీగా ,సింగిల్ విండో చైర్మన్ గా, నల్లగొండ జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టి , పదవులకు వన్నె తీసుకొచ్చారని గుర్తు చేశారు . ఆయన ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని , ఆయన జీవితకాలం కొనసాగించిన పోరాట పటిమను ఆదర్శంగా చేసుకొని నేటి యువతీ యువకులు , కమ్యూనిస్టు యోధులు నాయకులు , ఆయన ఆశయాలను కొనసాగించాలని , ఆత్మకు శాంతి కలగాలని , వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢమైన సంతాప సానుభూతిని తెలియజేసినారు.

# కోఆర్డినేటర్ల నియామకం

*నడిగూడెం, జూలై 12, ప్రభాతవార్త:*

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఆధారిత డిజిటల్ టెక్నాలజీ విస్తరణకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఇద్దరు జిల్లా కోఆర్డినేటర్లను నియమిస్తూ ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సివిక్స్ లెక్చరర్ కొల్లు శ్రీనివాస్, నాన్ టీచింగ్ విభాగం నుంచి నేరేడుచర్ల జూనియర్ కళాశాల సీనియర్ అసిస్టెంట్ భూక్య అన్వేష్ ను నియమించారు. వారిని కళాశాల ప్రిన్సిపల్ విజయ నాయక్, లెక్చరర్లు అభినందించారు.

# దరఖాస్తులు చేసుకోవాలి

*నడిగూడెం, జూలై 12, ప్రభాతవార్త:*

సదరం సర్టిఫికేట్ ఉండి జూలై 2025 లో గడువు ముగిసిన వారు సమీపంలోని మీ సేవ కేంద్రం, కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే స్వయంగా పిడబ్ల్యుడి లాగిన్ లో రెన్యువల్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని డి ఆర్ డి ఏ అధికారులు తెలిపారు. సదరం క్యాంపు నిర్వహించే తేదీని దరఖాస్తుదారులకు మెసేజ్ ద్వారా తెలియపరచనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా కొత్తగా యూ డి ఐ డి పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకునేవారు ఎప్పుడైనా మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వీరికి కూడా సీరియల్ నెంబర్ ఆధారంగా క్యాంపు తేదీని నిర్ణయించి మెసేజ్ పంపనున్నట్లు తెలిపారు.

## వరంగల్ I డిపో నుండి విహారయాత్రకు ప్రత్యేక డీలక్స్ బస్సు

*జులై 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

తేదీ 20072025 ఆదివారంవరంగల్ 1 డిపో నుండి మల్లూరు, బోగత జలపాతం, లక్నవరం సరస్సు, మరియు రామప్ప దేవాలయంలకు విహారయాత్ర ప్రత్యేక డీలక్స్ బస్సు నడుపుతున్నట్లు వరంగల్ 1 డిపో మేనేజర్ పి. అర్పిత ఒక ప్రకటనలో తెలియజేశారు.ఆదివారం సెలవు దినం కావడంతో విహార యాత్రకు వెళ్లే వారికోసం ప్రత్యేకంగా డీలక్స్ బస్సును ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. అందువల్ల ఈ అవకాశాన్ని విహార యాత్రకు వెళ్లే ప్రయాణికులందరు వినియోగించుకోవాలని కోరారు. ఈ విహారయాత్రకు ..ఒక్కొక్కరికి రూ. 650 చెల్లించవలసి ఉంటుంది అని అన్నారు.సీటింగ్ సామర్థ్యం 40, ఇది ఒక రోజు ప్యాకేజీ టూర్ అని, కాబట్టి ప్రయాణికులందరూ ఈ ప్రత్యేక విహారయాత్ర టూర్ ప్యాకేజీని సద్వినియం చేసుకొని ఆర్టీసీకి తోడ్పడాలని కోరారు. యాత్రకు వెళ్లే ప్రయాణికులు ఈ క్రింది సెల్ ఫోన్ నెంబర్ కి కాల్ చేసి తమ యొక్క టికెట్లను బుక్ చేసుకోవచ్చు అని తెలియజేశారు. సెల్ నెంబర్ 98663 73825, 90634 07493, 77805 65971 నెంబర్లకు ఫోన్ చేసి టికెట్స్ బుక్ చేసుకోవచ్చని డిపో మేనేజర్ పి. అర్పిత ఒక ప్రకటనలో తెలియజేశారు.



## ఖిఖిస్థానిక సంస్థల" ఎన్నికల్లో "సత్తా" చూపనున్న ఆర్టీసీ కార్మికులు

*జూలై 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:ప్రభుత్వాలు మారిన తమ రాతలు మారలేదని ఆర్టీసీ కార్మికులు తమ ఆవేదనను వెళ్లబుచ్చుతున్నారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో 10 సంవత్సరాలు నరకయాతన పడ్డామని అన్నారు. ఈరోజు తెలంగాణ రావడానికి ప్రధాన కారణం ఆర్టీసీ కార్మికుల పోరాట ఫలితం అనేది చెప్పక తప్పదు.!! యావత్ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడి బస్సులను అక్కడ ఆపేసి 27 రోజులు ప్రభుత్వాన్ని స్తంభింపజేసి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ రాష్ట్రం ఇచ్చే విధంగా పోరాటం చేసిన వారిలో ఆర్టీసీ కార్మికుల పాత్ర కీలకమైనది. తెలంగాణ వస్తే తమ బ్రతుకులు బాగుపడతాయని ముఖ్యంగా నీళ్లు,!! నిధులు,!! నియమాకాలు అనే పేరుతో టిఆర్ఎస్ ప్రభుత్వం గెలిచింది. కానీ నిధులు లేవాయే,రిమూవల్స్ చేయడం తో వారిని అడిగే నాధుడే లేకపోవడంతో కార్మికులపై అధికారుల వేధింపులు ఎక్కువ అయ్యాయి. ఏ డిపోలో చూసినా చిన్న చిన్న తప్పులకు పెద్దపెద్ద శిక్షలు అమలు చేస్తూ చార్జీ షీట్లు,!! సస్పెన్షన్లు,!! రిమూవల్స్ చేస్తున్నారే తప్ప మరేమీ లేదని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ పై ఆర్టీసీ కార్మికులు కోపంతో ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే ఆర్టీసీ కార్మికులకు పెద్దపీట వేస్తామని ముఖ్యంగా ఉద్యోగ భద్రత కల్పించడం,! ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం,!! !! దొందు దొందే అన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తమ బాధలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.!! 2001లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో టిడిపి ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల మెడ మీద కత్తిపెట్టి ఆర్టీసీని ప్రైవేటీకరణ చేయాలని చూడటంతో 2001 అక్టోబర్లో సుమారు 28 రోజులు సమ్మె చేసి టిడిపి ప్రభుత్వం మెడలు వంచి తమ హక్కులను సాధించుకున్నారు.!! చివరకు 2004 ఎన్నికల్లో ఆర్టీసీ కార్మికుల తమ సత్తా!! చూపి టిడిపి ప్రభుత్వాన్ని ఓడించడంలో విజయం సాధించారు.!!! తక్షణమే తమ బాధలను గ్రహించి కాంగ్రెస్ ప్రభుత్వం!! తమ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆర్టీసీ కార్మిక సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో రాబోయే పంచాయితీ,!! జడ్పిటిసి,!! ఎంపీటీసీ,!! మున్సిపాలిటీ,!! కార్పొరేషన్ ఎన్నికల్లో తమ సత్తా చూపుతామని బాహాటంగా తెలియజేస్తున్నారు.




## బీసీ రిజర్వేషన్ల పెంపు పట్ల సీఎం కి కృతజ్ఞతలు

*మిర్యాలగూడ. జులై 12 ప్రభాతవార్త*



తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ తేవడం పట్ల బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పగిడి జీడయ్య యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు పట్ల శనివారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్యతో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపినట్లు పేర్కొన్నారు.ζ బీసీ రిజర్వేషన్ల అమలు ద్వారా తెలంగాణ రాష్ట్రం యావత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రిజర్వేషన్ల సాధన పితామహుడు ఆర్. కృష్ణయ్య సారద్యంలో బీసీల సంక్షేమం కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

*మిర్యాలగూడ. జులై 12 ప్రభాతవార్త:*



వికలాంగుల సంక్షేమం కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ లను వెంటనే అమలు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి ( వీహెచ్పీఎస్) జిల్లా అధ్యక్షులు కొత్త వెంకన్న యాదవ్ అన్నారు. శనివారం స్థానిక ఆర్య సమాజ మందిరంలో సంఘం రాష్ట్ర నాయకులు ఎండి అహ్మద్ ఖాన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు చేయూత పథకం కింద ..6,000 పెన్షన్, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15 వేల రూపాయల పెన్షన్, కొత్త పెన్షన్ల మంజూరి, ఇందిరమ్మ ఇండ్ల మంజూరీలో ఐదు శాతం రిజర్వేషన్ అమలకు నిర్దేశించిన జీవోను వెంటనే అమలు చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఈనెల 14న జిల్లా జిల్లా కేంద్రంలో వికలాంగుల చేయుట పెన్షన్ దారుల జిల్లా సదస్సు జరుగుతుందని, ఈ సదస్సుకు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్నందున వికలాంగులందరూ అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు దైద సత్యం మాదిగ. బిజెపి జనరల్ సెక్రెటరీ ఎడ్ల రమేష్. మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు కసిరెడ్డి చైతన్య రెడ్డి. మాజీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు. వీరబోయిన సైదులు. పాల్వాయి సుధాకర్. నగేష్. శీలం సైదులు. నసీరుద్దీన్ బాబా. సైదులు.ఎండి ఇబ్రహీం. ఖలీమ్. ఎల్లయ్య. ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ అంతరాయం

*మిర్యాలగూడ. జులై 12 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం యాద్గార్పల్లి గ్రామంలో కొత్త సబ్ స్టేషన్ కు వచ్చే 33కేవీ లైన్, ఇండస్ట్రియల్ ఫీడర్ లైన్ ఎరెక్షన్ పనుల్లో భాగంగా నేడు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు మిర్యాలగూడ రూరల్ ఏ ఈ అమర్ సింగ్ నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ 2 పరిధిలో ఉన్న మిల్లులకు ఉదయం 9నుండి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరపరా నిలిపివేయబడుతుందని, గృహ, వాణిజ్య, వ్యవసాయ, పరిశ్రమల వినియోగదారులు సహకరించాలని కోరారు.

## మంత్రులు పొన్నం, కోమటిరెడ్డిలకు ఘన స్వాగతం

### పలికిన ఎమ్మెల్యే వేముల

*నార్కట్పల్లి ప్రభాతవార్త జులై 12*



నల్గొండ జిల్లాలో ఎలక్ట్రిక్ బస్సుల ప్రాంరంభంతో పాటు,పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెళుతున్న తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,తెలంగాణ రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్లకు మార్గమధ్యలో నార్కెట్పల్లి లోని వివేరా హోటల్ వద్ద ఘన స్వాగతం పలికారు నకిరేకల్ నియోజకవర్గ శాసన సభ్యులు వేముల వీరేశం.శనివారం మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, జిల్లా, నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలతో కలిసి వారికి ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛాలను అందజేశారుదీంతో స్థానిక నాయకుల్లో ప్రజల్లో హర్షాతిరేకాలు వెల్లివిరిశాయి.తమ గ్రామానికి గుర్తింపుగా నిలిచిన డిపో పునరుద్ధరణతో మండల నియోజకవర్గ అభివృద్ధి కూడా పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో దూదిమెట్ల సత్తయ్య యాదవ్,బండ సాగర్ రెడ్డి, వడ్డె భూపాల్ రెడ్డి,పాశం శ్రీనివాస్ రెడ్డి,ఐతరాజు యాదయ్య, సట్టు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో బీసీలకు తీవ్ర అన్యాయం

*మిర్యాలగూడ: జూలై 12 ప్రభాతవార్త*

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని , తక్షణమే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఎత్తివేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కల్పించి కేంద్రం బడుగులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఈ రిజర్వేషన్ల వల్ల ఉపాధ్యాయ పోస్టుల ఎంపికలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని బీసీల కంటే తక్కువ మార్కులు వచ్చిన అగ్ర కులాల వారికి ఉపాధ్యాయ పోస్టులు అర్హత సాధించారన్నారు. బాసర ఐటీలో పదవ తరగతి మార్కుల ఆధారంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కేటగిరిలో 564 మార్కులకు సీడిఎఫ్ రిజర్వేషన్ల వారు కటాఫ్ అయితే బీసీఏ వారికి 571 డిసిబి 578 తక్కువ మార్పులతో అగ్రవర్ణాలు సీట్లు బతుకుతుండగా సామాజిక ఆర్థిక వివక్షకు గురైన ఎస్సీ ఎస్టీ బీసీ పిల్లలు ఎక్కువ మార్కులు వచ్చిన సీట్లను కోల్పోతున్నారన్నారు. తక్షణమే ఈ డబ్ల్యూ ఎస్ కోటా రద్దు చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు బంటు వెంకటేశ్వర్లు. ఎర్రబెల్లి దుర్గయ్య. నాగేశ్వరరావు. శేఖర్.నాగరాజు.బంటు సైదులు తదితరులు పాల్గొన్నారు



# జిల్లా పర్యటనకు వచ్చిన హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్



*ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,*

తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యము, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్.రవీందర్ నాయక్ ములుగు జిల్లాను సందర్శించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి,జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లతో వర్షాకాలంలో వచ్చే వ్యాధులు,అన్ని జాతీయ ఆరోగ్య కార్య క్రమాల పై సమీక్ష సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్.రవీందర్ నాయక్ మాట్లాడుతూ దోమలను లార్వా స్టేజీలోనే నిర్మూలించాలని,ఆశా కార్య కర్తలకు ఆంటీ లార్వా నిర్మూలన చర్యల మీద అవ గాహనను పెంపొందించాలని,ఇంటింటి సందర్శన ఆశా కార్యకర్తలు చేసేటట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న సూపర్వైజర్స్ పర్యవేక్షించాలని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్,ఆరోగ్య విస్తారణ అధికారులు, సూపర్వైజర్స్ వారి వారి విధిని నిర్వర్తిస్తూ ,ఆరోగ్య కార్యకర్తలకు,ఆశా కార్యకర్తలకు సపోర్టింగ్ సూపర్విజన్ చేయాలని వివరించారు. ఆశా కార్యకర్తలు ఇంటింటి సందర్శించిన చేసినప్పుడు నీటి నిల్వలు లేకుండా, నీటి నిలువలపై మూతలు, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, దోమతెరలు వాడాలని మొదలగు విషయాలపై ఇంటి యజమానులకు అవ గాహనను కల్పించాలని తెలిపారు.మలేరియా డెంగ్యూ వ్యాధులు నిర్ధారణ అయినప్పుడు, ఆ గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమన్వ యంతో ఫాగింగ్ తప్పనిసరిగా చేయాలని, గ్రామాలలోనీ ఆర్ఎంపీ, పీఎంపీ అర్హతకు మించి వైద్యము చేయకుండా ట్రీట్మెంట్ ప్రోటోకాల్ ను పాటించాలని తెలిపారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కీటక జనిత వ్యాధుల పై ప్రజలకు అవగాహనను కలిగించాలని, మలేరియా డెంగు వ్యాధుల నియంత్ర ణలో భాగస్వాములు కావాలని కోరారు. సమీక్ష సమావేశం అనంతరం రాష్ట్ర ఆరోగ్యము, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయకులు జిల్లా వైద్యాధిక శాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రణధీర్,డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, ఏ.యం ఓ దుర్గారావు, డిపి ఏమో సాంబయ్య, ఆఫీస్ సూపర్డెంట్ విజయ భాస్కర్ ,సీనియర్ అసిస్టెంట్ గణేష్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు వెంకట్ రెడ్డి, కోశాధికారి వినోద్, సూపర్వైజర్ సురేష్ బాబు, డీఈవో కిరణ్ కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్.



*ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,*

మావోయిస్టుల అమర్చిన మందుపాతర జులై 4న పేలిన ఘటనలో ముకునూరు పాలెం గ్రామానికి చెందిన సోయం కామయ్య చికిత్స పొందుతూ మరణించిన సంగతి పాఠకులకు విధితమే.ఈ క్రమంలో మృతుని కుటుంబాన్ని శనివారం ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపిఎస్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని భార్య సోయం సమ్మక్క ఆరోగ్య పరిస్థితినీ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మృతుని కొడుకు సోయం అబ్రహం తో మాట్లాడుతూ కుటుంబ పెద్ద లేకపోవటం ఆ కుటుంబానికి తీరని లోటు అని, ఆ విధంగా ఎవరికి జరగకూడదని సోయం కామయ్య మృతిపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మావోయిస్టులు చేసిన ఈ దుశ్చర్యను ప్రజలందరూ ఖండించాలని అన్నారు. అలాగే మృతుని కుటుంబానికి తాము ఎల్లవేళలా అండగా ఉంటామని, ప్రభుత్వం ద్వారా త్వరగా నష్ట పరిహారం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మృతుని కుమారుడు జిల్లా ఎస్పీతో మాట్లాడుతూ తన తల్లి పక్షవాతం రోగంతో ఇబ్బంది పడుతుందని, అతని సోదరి మంద బుద్ధితో బాధపడుతున్నదని, వారికి పెన్షన్లు రావట్లేదు అని తెలియచేయగా వెంటనే స్పందించిన జిల్లా ఎస్పీ సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పెన్షన్లు ఆ కుటుంబానికి మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని వెంకటాపురం సిఐ కుమార్ ని ఆదేశించారు.మృతుని కుటుంబానికి ఎటువంటి సాయం కావాలన్నా పోలీస్ యంత్రాంగ తరుపున తాము అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బాధిత కుటుంబానికి ములుగు జిల్లా పోలీస్ వారి తరుపున ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ గ్రామ పెద్దలు, మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ నిషేధిత మావోయిస్టులు వారి రక్షణ పేరుతో తమ ఉనికిని చాటు కోవడంకోసం పోలీస్ వారి ప్రాణాలని తీయాలనే ఉద్దేశంతో అడవి మొత్తం ప్రెషర్ బాంబులు, ల్యాండ్ మైన్లు అమర్చి, అటవీ ఉత్పత్తుల మీద ఆధారపడి జీవించే అమాయ కులైన ఆదివాసీల ప్రాణాలను హరిస్తున్నా రన్నారు. కానీ ములుగు జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ ప్రజల రక్షణకు కట్టుబడి ఉంటుందని,ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ అండగా,తోడుగా ఉంటుందని గ్రామస్తులలో ధైర్యాన్ని నింపారు. మావోయిస్టులు అమర్చిన బాంబులను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిర్వీర్యం చేస్తున్నామని, దానిని నిత్యం కొనసాగిస్తున్నామని ఈ సందర్భంగా గ్రామస్థులకు హామీ ఇచ్చారు.తద్వారా ప్రజలు తమ నిత్యావసరాల కొరకు మళ్లీ అడవికి వెళ్లొచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్, వెంకటాపురం సిఐ కుమార్, వెంకటాపురం ఎస్ఐ తిరుపతిరావు, సివిల్, సిఆర్పిఎఫ్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులను దెబ్బతీస్తున్న కార్పొరేట్ అంగళ్లు

**పూజర్ల శంబయ్య మాజీ బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్....!!**

**ప్రభాతవార్త నకిరేకల్ జులై 12** ప్రపంచీకరణ ముప్పు చిన్న పట్టణాలకూ వ్యాపించి పెద్ద పెద్ద అంగళ్లు, షాపింగ్ మాల్స్ వీధి వ్యాపారుల జీవనోపాధిని దెబ్బతీస్తున్నాయని, చిరు వ్యారులను ఆదుకునేందుకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలని రాష్ట్ర బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య అన్నారు,ఈ రోజు రహదారి బంగ్లా వద్ద ప్రారంభమైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ కామర్స్ విభాగం తృతీయ సంవత్సరం విద్యార్థులు వీధి వ్యాపారుల జీవనోపాధి పై నిర్వహిస్తున్న సర్వే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పూజర్ల శంభయ్య మాట్లాడారు. బి.కాం విద్యార్థులు తొలిసారిగా నకిరేకల్ వీధి వ్యాపారులపై తలపెట్టిన రెండు రోజుల సర్వే విజయవంతం కావాలని, లాభాపేక్ష ఏమాత్రం లేకుండా చిన్నమొత్తంతో రోడ్లపక్కన సరుకులను విక్రయిస్తూ కుటుంబాల్ని పోషించుకుంటున్న చిరు వ్యాపారుల సాధక బాధకాలను సర్వేలో విద్యార్థులు సమగ్రంగా అధ్యయనం చేయాలని పూజర్ల శంభయ్య విద్యార్థులకు సూచించారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య మాట్లాడుతూ వీధి వ్యాపారుల జీవనోపాధి పై జరుగుతున్న రెండు రోజుల సర్వే విద్యార్థులు భవిష్యత్తులో మంచి పరిశోధకులుగా మారేందుకు దోహదపడగలదని, క్షేత్రస్థాయిలో వీధి వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ తెలుసుకోవడమే కాకుండా పరిష్కార మార్గాలను సూచిస్తూ విద్యార్థులు సర్వే నివేదికను రూపొందించాలని అన్నారు. కార్యక్రమానికి కామర్స్ సీనియర్ అధ్యాపకులు సిహె.చ్ శ్రీను అనుసంధాన కర్తగా వ్యవహరించగా సహాధ్యాపకులు ఉపేందర్, శివశంకర్,నర్సింహాచారి, బి.కాం విద్యార్థులు పాల్గొన్నారు,



# ములుగు వార్త

## తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఆర్డీవో రమణారెడ్డి

*డిండి, జూలై 12, ప్రభాతవార్త,*



డిండి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని శనివారం దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా భూభారతి ఫైళ్ళను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సలహాలు, సూచనలు అందజేశారు.మండల తహశీల్దార్ అంబటి ఆంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా, ఆర్ఐ వెంకట్, జూనియర్ అసిస్టెంట్లు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

*ప్రభాతవార్త కేతేపల్లి జూలై 12*



కేతేపల్లి మండలం కొర్లపహాడ్ గ్రామం రామాలయం గుడిలో మన కేతేపల్లి ఎస్సై ఉప్పల సతీష్ ఆధ్వర్యంలో జాగృతి కళాజాత జాతర బృందం వారి చేత రోడ్డు ప్రమాదాలు, గంజాయి, ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, మాజీ ఎంపిటిసి రమేష్ ,జాగృతి కళా జాతర ఇన్చార్జి హుస్సేన్, ఎస్.కె పురుషోత్తం,ఎల్ చంద్రశేఖర్, రాజు, కేతేపల్లి ఏఎస్ఐ దేవ సహాయం, పోలీస్ సిబ్బంది తదితరులు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దిశాదినకర్మలో పాల్గొన్న గాజుల సుకన్య

*ప్రభాతవార్త నకిరేకల్ జూలై12*



నకిరేకల్ మండల్ మంగళపల్లి గ్రామ సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ తండు వీరయ్య దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన,గాజుల సుకన్య శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్, సిపిఎం పార్టీ కార్యకర్తలు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తుకు బానిస కావొద్దు

**నార్కోటిక్ స్నైపర్  డాగ్ తో ముమ్మురం గా పోలీస్ ల తనిఖీలు.**
**డ్రగ్స్ నీ పేలుడు పదార్థాలను పసిగడతాయి.**
**ప్రతి రోజూ విస్తృతంగా తనిఖీలు .**
**పసర ఎస్.ఐ. అచ్చు. కమలాకర్.**



గోవిందరావుపేట ప్రభాతవార్త.డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే, పోలీసుల లక్ష్యమని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదనిపసర ఎస్. ఐ. అచ్చు. కమలాకర్ అన్నారు. ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు పసర సి.ఐ. గద్ద.రవీందర్ సూచనల మేరకు, శనివారం గోవిందరావుపేటలో స్థానిక ఎస్సై కమలాకర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ప్రత్యేక శిక్షణ పొందిన స్నైపర్ డాగ్ తో, చల్వాయి 163 వ జాతీయ రహదారిపై వెళ్తున్న వాహనాలను తనిఖీ నిర్వహించారు. కార్లు, ద్విచక్ర వాహనదారులకు, ప్రతి ఒక్కరు కారులో ప్రయాణం చేస్తున్న వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, ద్విచక్ర వాహనదారులు తలకు హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలు వెంట ఉండాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా గోవిందరావుపేట మండల కేంద్రంలో, బస్టాండు, పసరచౌరస్తా, కిరాణం షాప్ లలో, పరిసర ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ, ప్రత్యేక శిక్షణ పొందిన స్నైపర్ డాగ్ హత్యలు దోపిడీల చిక్కుముడులను విప్పడానికి గంజాయి, డ్రగ్స్ ను, పేలుడు పదార్థాలను పసిగట్టి పట్టించడం జరుగుతుందన్నారు . ఇవి మామూలు డాగ్స్ కాదు పోలీసుల అవసరాలకు తగ్గట్టు వీటిని ఉపయోగించడం జరుగుతుందన్నారు.నిత్యం ప్రతిరోజు మండలంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టడంబి జరుగుతుందన్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ఎస్పీ ముఖ్య ఉద్దేశమని.డ్రగ్స్ ను నిర్మూలించడం లక్ష్యంగా పోలీసుల ముఖ్య లక్ష్యం అన్నారు.గ్రామీణ ప్రాంత యువత ముత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు.గంజాయి లాంటి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలుపాలని. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పస్రా ఎస్. ఐ. ఏ. కమలాకర్ తెలిపినారు.

# పల్లెల్లో బోగభాగ్యాలు ఇందిర మ్మ ఇండ్లతోనే

**ఏ ప్రభుత్వ హయంలో పెద్దఎత్తున**
**ఇండ్లు నిర్మించలే**
**పేదలకు సొంతింటికళ నెరవేర బోతుంది,**
**రోడ్లనిర్మాణం,తొ ప్రజలకు ఇబ్బందుల్లేవు**
**పేదింటి కళ సాకారం కాబోతు న్న**
**ఇందిరమ్మ రాజ్యం,**



**మేడారం ప్రభాతవార్త జూన్ 12** పల్లెల్లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం అవుతున్నాయి. ఇక పేదలకు బోగభాగ్యా లు కలుగనున్నాయి, ప్రతీ గ్రామంలో అన్నివర్గాలప్రజలకు ఇండ్లను నీర్మిస్తున్నారు. ప్రజలు ఎన్నో ఎండ్లుగా సొంత ఇళ్లనిర్మించు కోవాలనే కా ఉండేది కటు ట్కుందామనే లోగా కాంగ్రేసు ప్రభుత్వం వచ్చింది. శిశు పంచాయతీరాజ్ శాఖల మంత్రిసీతక్క ప్రత్యేకచొరవతొ ప్రతీగ్రామానికి ఇండ్లనిర్మాణాలను మంజూరిచేయించారు. ఈక్రమంలో పేదలు కన్నకళలు నేరవేరనున్నాయి. మండలంలో ప్రీతిగ్రామంలో ఇండ్లనిర్మాణం అవుతుందని మంత్రి సీతక్క తెలిపారు. పేదలకు సొంతింటికళ సాకారం అవుతుందని అన్నారు. తాడ్వాయి మండలంలో పేదలు ఎక్కువగా ఉన్నందున ఇక్కడ పెద్ద ఎత్తున ఇండ్లను మంజురి చేయించినట్లు తెలిపారు. ఇండ్లునిర్మాణంతో ప్రజలందరు బోగబాగ్యాలు అనుభవిస్తారని తెలిపారు. ఇళ్లనిర్మాణం లేకచాలా ఏండ్లుగా వర్షాలకు తడుస్తూ, ఎండలకు ఎండుతూ ఇబ్బందులు పడ్డారన్నారు. ఇకనుంచి ప్రజలకు అలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. సీతక్క ఉండగా సమస్యలు రావని ప్రజలు ప్రశాంతంగా జీవించాలని తెలిపారు. అంతె కాకుండా మండలంలో అన్నిగ్రామాలకు రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు వర్షాకాలంలో ఇబ్బందిలేకుండా సి సిరోడ్లువేయిస్తున్నట్లు తెలిపారు. పిల్లలు పెద్దవాల్లయితె ఉన్నత చదువులు, స్వయంఉపాది అవకాశాలు జాబ్ మేళలు ఏర్పాటుచేసి ప్రవేటురంగంలో ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. ఏ ప్రభుత్వ హయాంలో ఇన్నిసౌకర్యాలు కల్పించారని అడిగారు. అభివృద్ధి పనులు చేయిస్తుంటె ఓర్వలేక బురదచల్లటం ప్రజలు సహించరని తెలిపారు. కాంగ్రేసు ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో పేదొడి కష్టాలను ఆలకించి అభివృద్ధి చేస్తుందన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలు మహిళలకు గ్రూపులకు వడ్డీలేని రుణాలను బ్యాంకుల ద్వారా మంజురిచేసింది. పెదమహిళలకు ఈడబ్బుతొ ఇళ్లలోని సమస్యలు తీర్చుకునేందుకు దోహదపడ తాయన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదుగుటకు ఎంతో ఉపకరిస్తుంది, ఇంటియజమానిపై అదార పడకుండా ఆర్థిక సమస్య తీర్చుకుంటారన్నారు. ఈక్రమంలో ఎన్నొకుటుంబాలు అభివృద్ధిలోకి వస్తాయి ప్రతిభవంతులుగా ఎదగవచ్చును, ఇంటిల్లి పాదిని చక్కదిద్దవచ్చున్నారు,మండలంలో చాలాగ్రూపుల మహిళలు ఆర్థికంగా ఎదుగుటకు ప్రగతి సాదిస్తారన్నారు. గతంకంటె ఇప్పుడు మెరుగుదల వైపు అడుగులు వేస్తున్నారని పలుగ్రూపుల మహిళలు సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు. గ్రామాలలో దళారుల బెడదనుంచి మహిళలు బయట పడినట్లయిందని ,శావుకార్ల వద్దకు వెల్లకుండా ఈవడ్డీలేని రుణాలతొ ఓశక్తిగా ఎదుగుటకు ఆస్కారం కలిగిందని మహిళలు తెలిపారన్నారు.

రోడ్లనిర్మాణంతొ మెరుగైన రవాణ,! మండలంలో సి సిరోడ్లనిర్మాణంతొ మెరుగైన రవాణకలిగింది. అనివార్యంగా కమిటిచైర్మెన్ రేగకళ్యాణి అన్నారు. సీతక్కతొ పాటుగా మార్కెట్ కమిటిచైర్మెన్ మండలంలో పర్యటించారు ఈసందర్భంగా మాట్లాడుతు ప్రతీగ్రామంలో కాంగ్రేసుప్రభుత్వం రోడ్లను నిర్మించింది, ఇప్పుడు ప్రజలకు, రైతులకు, మహిళలకు, విద్యార్థులకు మెరుగైన రవాణా కలిగిందన్నారు ఎలాంటి ఇబ్బందు ల్లేకుండా వెల్లవచ్చున్నారు. గతంలో ఉన్న సమస్యలను ఇప్పుడు అధిక మించారనితెలిపారు. గతంలో రోడ్లనిర్మాణాలను ఏకాశాన పట్టించుకునే వారుకాదన్నారు. చీకటిపడినా నిర్బయంగా ఇండ్లకు చేరుకోవచ్చున్నారు. ప్రతిసమస్యను కాంగ్రేసు ప్రభుత్వం పరిస్కరిస్తుందని తెలిపారు మంత్రిసీతక్క డ ప్రజల వెన్నంటు ఉండిపనులు చేపిస్తు ప్రజలహృదయాల్లొ నిలిచారని తెలిపారు. రైతుల అభివృద్ధివైపుగా దృష్టిపెట్టి నష్టపోకుండా పటిష్టమైన పనులు చేపడతామన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శ

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):**మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన జడల మహేందర్ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా శనివారం దశదిన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి మరియు మాజీ రెడ్ కో చైర్మన్ సతీష్ రెడ్డి లు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గై అశోక్ రుద్రమదేవి, సీనియర్ నాయకులు వేములపల్లి బిక్షపతి, మాజీ జెడ్పిటిసి రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి,



ఆకుతోట చంద్రమోళి, కోగిల మహేష్, గరిగే రఘు, గ్రామ పార్టీ అధ్యక్షుడు సుధాకర్, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, పూరంశెట్టి సంజీవ, నూనె శ్రీను, పసుల మొగిలి, సాదు రాజు, నామాల రమేష్, ఇండ్ల రవి, కల్లపు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

## ద్విచక్ర వాహనంపై గంజాయి తరలిస్తున్న మహిళ అరెస్ట్

*: ప్రభాతవార్త ఏటూర్ నాగారం జులై 12 :*



చిన్నబోయినపల్లి నుండి ఏటూర్ నాగారంలోని యువతకు అమ్మేందుకు గంజాయి తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఏటూర్ నాగారం ఎస్సై ఎన్ రాజ్ కుమార్ తన సిబ్బందితో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆశ్రమ గిరిజన బాలికల ఉన్నత పాఠశాల వద్ద మాటు వేసి ఉండగా ఛిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన ఎస్.కె. నిఖత్ అనే మహిళా హన్మకొండ బస్టాండ్ లో వాహదుల్ల అనే వ్యక్తి దగ్గర గంజాయి కొని ఛిన్నబోయినపల్లి కి బస్సు లో వచ్చి,అక్కడి నుండి స్కూటీ పై ఏటూరునాగారం వై జంక్షన్ వైపు వస్తుండగా పోలీసులకు పట్టుబడింది. అట్టి మహిళ వద్ద నుండి పోలీసులు 230గ్రాముల ఎండు గంజాయి, యమహా స్కూటీ, మరియు సెల్ ఫోన్ స్వాదీనం చేసుకొని సదరు మహిళను ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్ రిమాండ్ నిమిత్తం కోర్టు కు తరలించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ శివ ఉపాధ్యాయ మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఇటువంటి నేరాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవని అన్నారు. గంజాయి ని అమ్ముతున్న మహిళా ను చాకచక్యంగా పట్టుకున్న ఏటూరునాగారం ఎస్సై రాజకుమార్ ను ఏ ఎస్ పి అభినందిచారు.

## అంగన్వాడి సెంటర్లలో మోలిక వసతులు కల్పించాలి.

**సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్**



**ప్రభాత వార్త ఏటూర్ నాగారం :** అంగన్వాడి సెంటర్లలో మోలిక వసతులు తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. మండల కేంద్రంలోని బి.ఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియ తాడ్వాయి ఏటూర్ నాగారం ఐసిడిఎస్ ప్రాజెక్టు మహాసభలు పద్మారాణి, పార్వతి అధ్యక్షతన జరిగాయి. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా రాజేందర్ హాజరై మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 640 అంగన్వాడి సెంటర్లు ఉండగా ఇందులో సగానికి పైగా సొంతభవనాలు లేవని అన్నారు. అంగన్వాడీలకు కనీస వేతన 26వేల రూపాయలు ఇవ్వాలని, ఆరోగ్య భీమా కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఐసిడిఎస్ రక్షణకు అంగన్వాడీలు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్, అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి కే సమ్మక్క, లక్ష్మీనరసమ్మ, సూరమ్మ, సరిత ,రమాదేవి, రుక్మిణి, సుమలత, సుజాత, రాంబాయి, రాజమ్మ ,సత్తమ్మ, శాంత తదితరులు పాల్గొన్నారు.



# వర్షాలు లేక అడుగంటుతున్న చెరువులు

**వరుణుడి కరుణకోసం ఆకాశంవైపు**

**అన్నదాత ఎదురుచూపు**

*తరిగొప్పుల, జూలై 12 (ప్రభాతవార్త) :*
వర్షాకాలం ప్రారంభమై దాదాపు రెండు నెలలు గడుస్తున్నప్పటికి భారీ వర్షాలు కురవకపోవడంతో చెరువులు, కుంటల్లోకి నీరుపూర్తిగా అడుగంటుతుంది. మురిపించిన తొలకరి వర్షాలకు రైతులు పత్తి, మొక్కజొన్న తదితర విత్తనాలు నాటారు. అవన్నీ కూడా మొలకలు వచ్చాయి. వర్షాలు ముఖం చాటేయడంతో మొక్కలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. భూగర్భ జలంలేక బోర్లు బావులు ఉన్న రైతులు కూడా పొలాలు తడిపేందుకు తిప్పలు పడుతున్నారు. నీటి సౌకర్యంలేని రైతులకు వర్షం కురిస్తేనే పంటలకు ప్రాణం అనే పరిస్థితి ఏర్పడింది.



ప్రస్తుతం ఎండ మండుతున్నప్పటికి, సాయంత్రంవేళ ఆకాశం మేఘావృతమవుతుండడంతో వర్షం కురుస్తుందని ఎదురుచూస్తున్న రైతులకు నిత్యం నిరాశే ఎదురవుతోంది. ఈ నేపథ్యంలో ముందుగా పోసిన నారు ముదిరి పోయే స్థితిలో రైతు వరి నారు నాటితే నీరు లేక ఎండిపోయే ప్రమాదం



ఉంది. ఇప్పటికి వర్షం జాడ లేక రైతులు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ జులై నెలాఖరు వరకు విస్తారంగా వర్షాలు కురిస్తేనే తప్ప చెరువులు, కుంటలు నిండి, భూగర్భ జలాలు పెరిగి జొన్న, పత్తి, మొక్కజొన్న, వరి తదితరాల పంటలు వేసిన రైతులు కరువు నుంచి గట్టెక్కే అవకాశముంది.

# పల్లాను పరామర్శించిన టీజేయు జిల్లా అధ్యక్షుడు

*తరిగొప్పుల, జూలై 12 (ప్రభాతవార్త) :*
జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ని మోహినాబాద్ ఫామ్ హౌస్‌లో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షుడు బుస రమేష్ యాదవ్ శనివారం పరామర్శించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి త్వరలోనే కోలుకుంటానాని ఆగస్టు 15న నియోజకవర్గంలో అడుగు పెడతానని, జనగామ అభివృద్ధికి ఎప్పుడు తోడ్పడుతానని తెలిపారన్నారు. ఇప్పుడు నా ప్రజల బాగువులే నాకు ముఖ్యమని ఈనెల7న తెలంగాణ జర్నలిస్టు యూనియన్ తరిగొప్పుల మండల కేంద్రంలో ఉచిత నోటు పుస్తకాల



పంపిణీ విజయవంతంగా చేశారని, నేను ఆరోగ్యంగా ఉంటే టీజేయు మాకు ఆహ్వానం పంపించినందుకు అంత మంచి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల మధ్యలో గడిపేవాడినని జర్నలిస్టు సంఘాలు జర్నలిస్టు సమస్యలే కాకుండా విద్యార్థులకు ఉపయోగపడే ఇంత మంచి కార్యక్రమాలు చేయడం అభినందనీయ మని, ఇంత మంచి కార్యక్రమం విజయవంతం చేసిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ సభ్యుల అందరికీ ధన్యవాదాలు తెలిపారని మీ జర్నలిస్టుల శ్రేయస్సుకు ఎప్పుడు నేను తోడ్పడుతూ నా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో గులాబీజెండా ఎగురవేయాలి

*బచ్చన్నపేట, జూలై 12 (ప్రభాతవార్త) :*
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గులాబీ జెండా ఎగురవేయాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గద్దల నర్సింగరావు, పెద్ది రాజిరెడ్డి, కొమ్ము రాజు అన్నారు. శనివారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట పట్టణ అధ్యక్షులు గందమల్ల నరేందర్ అధ్యక్షతన రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి ముఖ్య కార్యకర్త సమావేశంలో జనగామ జిల్లా నుండి పార్టీ సీనియర్ నాయకులు ఇంచార్జ్‌లు గద్దల నర్సింగరావు, పెద్ది రాజిరెడ్డి, కొమ్ము రాజు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు అందరు సమిష్టిగా ఉండి గెలుపుకోసం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రైతు సమితి మాజీ అధ్యక్షులు ఇర్రి రమణా రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి,



పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు వందిపెల్లి సిద్దిరాంరెడ్డి, కొండి వెంకట్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ ఎండీ షబ్బీర్, జిల్లెల్ల మహేందర్ రెడ్డి, ఎండీ అజీమ్, ఎండీ దస్తగిరి, బొమ్మెన ఆంజనేయులు గౌడ్, ఎండీ కైసార్, బోడిగం గోవర్ధన్ రెడ్డి, బొమ్మెన సందీప్ గౌడ్, కవ్వం కరుణాకర్ రెడ్డి, కామిడి శ్రీనివాస్ రెడ్డి, ఏనుగుల కనకయ్య, మచ్చ సతీష్, మార్క భిక్షపతి, జితేందర్ రెడ్డి, కుకూడాల పూలయ్య, ఎద్దు సత్యకుమార్, ఉప్పులోజు నరసింహ చారి, జితేందర్ రెడ్డి, సుబ్బుర్ కిషన్, గందమల్ల కిష్టయ్య, జిల్లెల్ల దుర్గాప్రసాద్, ఎండీ మున్నా, జల్లి సమ్మయ్య, వడ్డేపల్లి యాకం రెడ్డి, శివరాత్రి రాజు, గందమల్ల మహేష్, గర్నపెల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# త్రికుటాలయం పునఃనిర్మాణం చేపట్టాలి

*రఘునాథపల్లి, జూలై 12 (ప్రభాతవార్త) :*
రఘునాథపల్లి మండలంలోని నిడిగొండ గ్రామంలోని చారిత్రాత్మకమైన త్రికుటాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునః నిర్మాణం చేపట్టాలని భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం త్రికుటాలయం సందర్శించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే కొన్ని వందల ఏళ్ల చరిత్ర కలిగిన త్రికుటాలయం శిథిలావస్థకు చేరుకున్నదని, గతంలో ఈ ఆలయం పునః నిర్మాణానికి నిధులు మంజూరైనా కూడా నామ మాత్రంగా పనులు చేసి వదిలేశారని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఈ ఆలయాన్ని పునః నిర్మించి దేవాదాయశాఖ ఆధీనంలోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పుప్పాల వేణు కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కావటి ముత్యాలు, ఒబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ద్యావర రాజు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సోమేశ్వర్, మండల



ఉపాధ్యక్షులు దైతల రంజిత్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు చెవ్వరాజు, యామంకి కొమురెల్లి, మల్కాపురం శ్రీకాంత్, మహేందర్ జీ, రవి, యామంకి కమలాకర్, వీరోజీ తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త



# సాగునీటికోసం రైతన్న ఆందోళన



*జనగామటౌన్, జూలై 12 (ప్రభాతవార్త) :*
సాగునీటికోసం అన్నదాతలు రోడ్డెక్కిన సంఘటన జనగామ జిల్లాలో నెలకొంది. శనివారం ఉదయం జనగామ-వడ్లకొండ బైపాస్‌వద్ద ప్రధాన రహదారిపై రైతులు ధర్నాచేపట్టారు. ఈసందర్భంగా ఎండిపోతున్న తమ పంట పొలాలకు బొమ్మకూరు రిజర్వాయర్‌నుంచి పొలాలకు వెంటనే సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్‌చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని తమ సమస్యను పరిష్కరించాలని రైతులు నినాదాలు చేశారు. ఈసంఘటనతో ఆ రహదారిపై గంటపాటు ఎక్కడివాహనాలు అక్కడే నిలిచిపోవడంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది. రైతుల ధర్నా విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరింపచేస్తామని వారనికోరడంతో రైతులు ధర్నాను విరమింపచేశారు.

# కాంగ్రెస్‌తోనే బడుగు బలహీనవర్గాల అభివృద్ధి



*నర్మెట, జూలై 12 (ప్రభాతవార్త) :*
బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని, సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలతో దేశంలోనే ఆయన ఆదర్శంగా నిలిచారని డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. పార్టీ కార్యాలయంలో శనివారం అనారోగ్యంతో చికిత్స పొందిన కన్నబోయిన గూడెం చెందిన ఉప్పంతల మమత కు రూ.60వేలు, ఆగాపేటకు చెందిన మెరుగు శేఖర్‌కు రూ.60వేల విలువ చేసే సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పార్టీ శ్రేణులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయదుందుబి మోగించాలని, ఆ దిశగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహరెడ్డి, మండల శాఖ అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ, జిల్లా, మండల నాయకులు కొమురయ్య, వేణుగోపాల కొమురయ్య, వెంకన్న, శ్రీనివాస్, కరుణాకర్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల రుణాలకోసం దరఖాస్తుల ఆహ్వానం

## -జిల్లా సంక్షేమాధికారి ఫ్లోరెన్స్

*జనగామటౌన్, జూలై 12 (ప్రభాతవార్త) :*
అర్హులైన దివ్యాంగులకు ఆర్థిక ప్రోత్సాహక పథకం (ఎకనామికల్ రిహాబిలిటేషన్ స్కీం) క్రింద ఋణాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి ఫ్లోరెన్స్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సంచాలకులు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, కార్యాలయం ఆదేశాల మేరకు ఋణాలు (లోన్) పొందుటకు అవకాశాలు కల్పించినందున అర్హులైన వారు వెబ్‌సైట్‌లో ఈ నెల14నుంచి 31వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 100శాతం రాయితీతో 50,000/ వేలు చొప్పున (13)యూనిట్లు, 80శాతం రాయితీతో లక్ష రూపాయల (01) యూనిట్, 70శాతం రెండు లక్షల రూపాయల(01) యూనిట్, 60శాతం రాయితీతో మూడు లక్ష రూపాయల (01) యూనిట్ మంజూరు చేసినట్లు వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వలసినదిగా జిల్లా సంక్షేమ అధికారిణి ప్రకటన ద్వారా కోరారు.

# పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంటును తక్షణమే విడుదల చేయాలి




*నర్సంపేట, జులై 12, ప్రభాతవార్త*

గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చొరవ చూపాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్‌డీఎస్) జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు డిమాండ్ చేశారు. శనివారం నర్సంపేట పట్టణంలోని ఓంకార్ భవన్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యా సంస్థలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న విద్యా సంస్థల్లో సమస్యలు పేరుకుపోయాయని విద్యాశాఖ అధికారులు, ప్రబుత్వం ఇప్పటికైనా సమస్యలు పేరుకుపోయాయని, విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వం ఇప్పటికైనా సమస్యల సాధన కోసం కృషి చేయాలన్నారు. నిధులు విడుదల చేయకపోవడం మూలంగా విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే రకంగా ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలపై నిఘా పెంచి ఫీజుల నియంత్రణకు పకడ్బంధీ ప్రణాళిక రూపొందించాలని, డివిజన్ కేంద్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ హాస్టల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. ప్రధానమైన విద్యాశ్యాఖకు మంత్రిని నియమించుకోవడం కూడా సిగ్గుచేటు అన్నారు. లేని యెడల తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్ కన్వీనర్ గణిపాక బిందు, జిల్లా కమిటీ సభ్యులు సాగర్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ టెక్నో స్కూల్‌లో ప్రపంచ కాగితపు సంచుల దినోత్సవం




*నర్సంపేట, జులై 12, ప్రభాతవార్త*

మండలంలోని లక్నేపల్లిలోని బాలాజీ టెక్నో స్కూల్లో ఎన్‌సిసి పదవ బెటాలియన్ ఆదేశాల మేరకు సోషల్ సర్వీస్ అండ్ కమ్యూనిటీ డెవలప్మెంట్‌లో భాగంగా ఎన్‌సిసి థర్డ్ ఆఫీసర్ యండి. రియాజుద్దీన్ ఆధ్వర్యంలో ప్రపంచ కాగితపు సంచుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిన్ క్యారీ బ్యాగులు వాడకం తగ్గించాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధజంచడంలో భాగంగా కవర్లకు బదులు కాగితపు సంచులను వినియోగించుకోవాలని ప్రకృతి పరిరక్షణలో భాగంగా తమవంతు బాధ్యతను నెరవేర్చాలని మనం వాడే ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, పర్యావరణానికి చాలా హానికరమని, అంతేగాక నీరు, భూమి వాయు కలుష్యానికి దోహదకారిగా పనిచేస్తాయని తెలిపారు. ఎన్‌సిసి థర్డ్ ఆఫీసర్ ఎండి.రియాజుద్దీన్ ఈ రోజు నుండి ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడకం ఆపి పేపరు బ్యాగులను వాడి పర్యావరణాన్ని కాపాడుతామని ఎన్‌సిసి క్యాడెట్లచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎన్‌సిసి క్యాడెట్లు ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలను తెలుపుతూ ఆకట్టుకునేలా చార్టులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, నాగరాజు, రాజేష్, రవీందర్‌రెడ్డి, భాగ్యలక్ష్మి, రాజేందర్, పూర్ణిమ, విజచ్, గౌతమ్, క్రాంతికుమార్, రామ్మూర్తి, వ్యాయామ ఉపాధ్యాయుడు భవానిచంద్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా రమేష్



*చెన్నారావుపేట, జులై 12, ప్రభాతవార్త*

చెన్నారావుపేట కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్ ఎన్నికయ్యారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండల నూతన కమిటిని ఏకగ్రీవంగా ఏర్పాటు చేసుకున్నారు. అలాగే మండల వర్కింగ్ ప్రెసిడెంట్లుగా మొగిళి వెంకటరెడ్డి, తప్పెట రమేష్, మండల ఉపాధ్యక్షులుగా గుగులోతు ఈర్యనాయక్, పెరుమాండ్ల మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా ఆవుల రాములు, కార్యదర్శులుగా భూక్య మోహన్, చెవ్వ వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శిగా మాదారపు చరణ్, కోశాధికారిగా చిప్ప లక్ష్మణ్‌లు ఎన్నికయ్యారు. అలాగే నెక్కొండ మండల బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు ననెబోయిన రమేష్‌యాదవ్ ఎన్నికయ్యారు. కాగా నూతన కమిటి అధ్యక్షుడితో పాటు ఇతర కమిటి బాధ్యులు ఎన్నిక పట్ల సంతోషం వ్యక్తం చేసి సహకరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి, మండల నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ పార్టీకి, ప్రజలకు వారథిగా ఉంటానన్నారు. అందరి సహకారంతో పార్టీ అభివృద్ధి కోసం పాటుపడుతానన్నారు. వచ్చే ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

# వెంకటేశ్వరస్వామి ఆలయం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



*నర్సంపేట, జులై 12, ప్రభాతవార్త*

భూనీళా సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానం నర్సంపేట వెంకటేశ్వరస్వామి ఆలయం నర్సంపేట వారి ఆధ్వర్యంలో శనివారం రోజున ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 110 మంది పరీక్ష చేయించుకున్నారు. తగు రీతిలో అజర హాస్పిటల్స్ వైద్యుల బీపీ షుగర్ జనరల్ చెకప్ చేసి తగురీతిలో ముందులు ఉచితంగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు ముడుంబై రామానుజాచార్యులు, ఆలయ చైర్మన్ ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, సభ్యులు దుబ్బ రమేష్, వెంశెట్టి శ్రీనివాస్, రామగోని సుధాకర్, చింతల్ నిరంజన్, సింగిరికొండ రవీందర్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## మృతుని కుటుంబానికి బియ్యం పంపిణి

*చెన్నారావుపేట, జులై 12, ప్రభాతవార్త*



చెన్నారావుపేట గ్రామంలోని కొసవాడకు చెందిన మృతుడు కందికొండ రాజు, కుటుంబానికి బిఆర్ఎస్ నాయకులు అండగా నిలిచారు. కొసవాడకు చెందిన కందికొండ రాజు అనే కార్మికుడు ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. కార్మికుడి మృతిపట్ల బిఆర్ఎస్ యువనాయకుడు కంది కృష్ణచైతన్యరెడ్డి విచారణ వ్యక్తం చేశారు. తమ వంతు సహాయంగా వారి కుటుంబానికి ఒక క్వింటా బియ్యాన్ని అందించి మనోధైర్యాన్ని కల్పించారు. వీరి వెంట మాజీ ఎంపిటిసి మాదాసి కుమారస్వామి, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, ఉప్పునూతుల రాజు, యశ్వంత్ తదితరులు ఉన్నారు.

## ఒకటో వార్డులో రోడ్లపై వర్షపు నీరు

### -పునరుద్దరించాలని కాలనీవాసులు

### -స్పందించిన మున్సిపల్ సిబ్బంది

*నర్సంపేట, జులై 12, ప్రభాతవార్త*



పట్టణంలోని ఒకటో వార్డు సోషల్ వెల్ఫేర్ హాస్టల్ నుంచి ఈక నారాయణ ఇంటికి వెళ్లే దారి వర్షంతో సంబంధం లేకుండా ఏడాదంతా నీటితో నిండి ఉంటుంది. దీంతో కాలనీవాసులు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. ఇదిలా ఉంటే ఒకటోవార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి లకార్సు రమేష్ కాలనీలో ఉన్న సమస్యలను పరిశీలించ శనివారం మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకుపోగా మున్సిపల్ కమిషనర్ ఏఈలు కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు స్పందించి నీరు నిల్వ ఉండకుండా సైడు కాల్వలు తీపిస్తామని తెలిపారు. దీంతో కాలనీ వాసులు అధికారుల స్పందనపై హర్షం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా బత్తిని రాజేందర్

*నర్సంపేట, జులై 12, ప్రభాతవార్త*



నర్సంపే కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా బత్తిని రాజేందర్ రెండోసారి ఎన్నికయ్యారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరెడ్డి సమక్షంలో రాజేందర్‌ను మండల పార్టీ అధ్యక్షునిగా నియమించారు. గతంలో కూడా పట్టణ అధ్యక్షుడిగా కొనసాగిన రాజేందర్ ఐదేళ్ల కౌన్సిలర్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ పట్టణంలో పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని తనపై నమ్మకంతో రెండోసారి పట్టణ అధ్యక్షుడిగా నియమించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు పనిచేస్తానని రాభోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.

# భూభారతిలో తప్పిదాలకు తావు లేకుండా సమస్యలను పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

రామన్నపేట, జూలై 12 ప్రభాతవార్త

అరవింద సదస్సులో భూభారతి విషయంలో వచ్చిన దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా త్వరితగతన పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం వాటిని పరిష్కరించడానికి తగు సూచనలు సలహాలు అందించారు. వచ్చిన ప్రతి దరఖాస్తులు భూభారతిలో తప్పక నమోదు చేయాలని, దరఖాస్తులకు వెంటనే నోటీసులు జారీ చేయాలని తెలిపారు. భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి



చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి సమస్యలను పెండింగ్ లేకుండా డిస్పాచ్ చేయాలన్నారు. ఆయన వెంట తాసిల్దార్ లాల్ బహుదూర్ తాసిల్దార్ సిబ్బంది ఉన్నారు.

# పెట్టుబడి డబ్బు వారంలో రెట్టింపు అంటూ సోషల్ మీడియాలో ప్రముఖుల ఇంటర్వ్యూలతో నకిలీ వీడియోస్.

సూర్యాపేట జూలై 12 ప్రభాతవార్త:



ప్రస్తుత సమాజంలో సాంకేతికత బాగా అభివృద్ధి చెందినది, ప్రతి ఒక్కరికి ఇంటర్నెట్ తో కూడిన అత్యాధునిక మొబైల్స్ అందుబాటులో ఉంటున్నాయి, ప్రజల ఆశను, అవసరాలను, అవగాహన లోపాన్ని అవకాశంగా చేసుకుని కొత్త తరహాలో సైబర్ మోసగాళ్ళు ప్రజలను మోసం చేస్తూ డబ్బులు దోసెచేస్తున్నారు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి ప్రముఖ వ్యక్తుల, ప్రజా ఆదరణ పొందిన వ్యక్తుల యొక్క నకిలీ వీడియోస్ సృష్టించి సైబర్ మోసగాళ్ళు ప్రజలను ఆర్థిక మోసాలకు గురి చేస్తున్నారు అని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్పీ గారు మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా సృష్టించిన నకిలీ వీడియోస్ సోషల్ మీడియాలో అనగా ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, పబ్లిక్ యాప్ ఇలా రకరకాల సోషల్ మీడియా యాప్ ల నందు వైరల్ చేస్తున్నారు. ప్రజా ఆదరణ పొందిన రాజకీయ, సినీ ప్రముఖుల, క్రీడాకారుల, ఉన్నత స్థాయిలో ఉన్న ప్రభుత్వం ఉద్యోగుల, కేంద్ర సర్వీస్ లో ఉన్న ఉద్యోగుల, ప్రముఖ సంస్థల ఛైర్మెన్ ల, సామాజిక సేవలో ఉన్న వ్యక్తుల యొక్క వీడియోలను సృష్టించి ప్రభుత్వ పతకాలు, మ్యుచువల్ ఫండ్స్, బ్యాంకింగ్ రంగాలు, ఫిక్సుడ్ డిపాజిట్, ఆన్లైన్ ట్రేడింగ్, షేర్స్ కొనడం మొదలగు వాటిలో డబ్బులు పెట్టుబడి పెట్టగా వారం రోజుల్లో అవి రెట్టింపు అవుతాయి, మంచి లాభం వస్తాయి అని మీరు పెట్టుబడులు పెట్టి లాభాలు పొందండి అని వీడియోలు,సృష్టించబడుతున్నాయి. వీటిని చూసిన చాలామంది అమాయక ప్రజలు అత్యాశకు పోయి పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా నష్టపోతున్నారు అని ఎస్పీ గారు తెలిపారు. ఇలాంటి వీడియోలు నుండి ప్రజలు అప్రమత్తంగా ఉంది ఎవరు ఆర్థిక మోసాలకు గురి కావొద్దు అని కోరారు.

# మండల ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలకు శంకుస్థాపన చేసిన మంత్రులు

మాడుగుల పల్లి, జులై 12ప్రభాతవార్త





మండలం లో నూతనంగా నిర్మించిన మండల స్థాయి ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల సముదాయ భవనాన్ని, గ్రామ పంచాయతీ భవనాన్ని శనివారం నాడు, రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి వర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లు పాల్గొని ప్రారంభించారు.కార్యక్రమం లో భాగంగా వారి వెంట నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాడుగులపల్లి లో కనీసం పది సంవత్సరాలు పరిపాలించిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం, ఒక గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని, మండల స్థాయి కార్యాలయాలైన, ఎమ్మార్వో, ఎం పి డి ఓ కార్యాలయం, పోలీస్ స్టేషన్ నిర్మాణం చేపట్టలేదని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో, ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లో టెండర్లు పిలిచి భవన నిర్మాణాన్ని పూర్తి చేశామని, త్వరలో నే, ఇంటిగ్రేటెడ్ భవనాల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు, అధికారులకు ప్రభుత్వ భవనాలను అన్ని సౌకర్యాలతో అందుబాటులోకి తెచ్చే బాధ్యత తమదే అని మాట్లాడారు. కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, ఎమ్మార్వో సురేష్ కుమార్, ఎం పి డి ఓ తిరుమల స్వామి, ఎం ఈ ఓ సి ఎచ్ వెంకటమ్మ, పంచాయతీ రాజ్, డి ఈ, ఏ ఈ లు, ఆర్ అండ్ బి, డి ఈ, ఏ ఈ లు, వాటర్ డిపార్ట్మెంట్ అధికారులు, పశు విద్యాధికారులు, వ్యవసాయాధికారులు, అంగన్వాడీ లు, ఆశ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.


# నెదర్లాండ్ సహకారంతో పెట్టిన డి ఫ్లోరినేషన్ వాటర్ ప్లాంట్ ను తొలగించాలి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 12

మండల పరిధిలోని పోతినేని పల్లె గ్రామంలో గత 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసినటువంటి డిఫ్లోరినేషన్ వాటర్ ప్లాంట్ ను తొలగించాలని సామాజిక ఉద్యమకారుడు అక్షర వెలుగు సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపకులు భీంపాక సైదులు అన్నారు. మాదయడవల్లి, పోతినేనిపల్లి గ్రామాల్లో గల ఫ్లోరైడ్ వాటర్ సమస్యను దృష్టిలో పెట్టుకుని గత 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసినటువంటి డి ఫ్లోరినేషన్ వాటర్ ప్లాంట్‌ను పోతినేనిపల్లె గ్రామంలో ఏర్పాటు చేశారు. కానీ ప్రస్తుతం ఆ ప్లాంట్ నిరుపయోగంలో ఉన్నది.అట్టి ప్లాంట్‌ను తొలగించి ఆ ప్లాంటు ఉన్నటువంటి భూమిని ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకోవాలని అక్షర వెలుగు సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపకులు భీంపాక సైదులు ఒక ప్రకటనలో కోరారు.

# స్వర్ణగిరి దేవాలయంలో నేడు గిరి ప్రదక్షణ ఉత్సవాలు

## స్వామివారి సేవలో పాల్గొనె భక్తులు
## సంప్రదాయ దుస్తులలో రావాలి



భువనగిరి రూరల్ జూలై 12 ప్రభాతవార్త:

శ్రావణ నక్షత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రం సందర్భంగా ఆదివారం స్వర్ణగిరి దేవాలయంలో గిరి ప్రదక్షణ కార్యక్రమం ఉన్నందున ఆలయ సేవలో మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని10 నుండి 20 మంది వరకు ఒకే రకమైన సాంప్రదాయ దుస్తులు ధరించి ఒకే గ్రూపు గా రావాలని ఆలయ అర్చకులు తెలిపారు. మహిళలందరు సమయపాలన పాటించి కోలాటాలతో గిరి ప్రదక్షణలో పాల్గొనవలసిందిగా కోరారు. చిన్నపిల్లల ప్రదర్శనలో భాగంగా శ్రీకృష్ణుడి వేషం, శ్రీరాముడి వేషం, శ్రీ వెంకటేశ్వర స్వామి వేషం, సత్యభామల వేషం వేయాలనుకునేవారు వేషాధారణతో స్వర్ణగిరి దేవాలయానికి చేరుకొని ప్రదర్శనలో పాల్గొనాలని అన్నారు. నేరుగా స్వామి వారి పాదాల వద్దకు విచ్చేసే భక్తులందరూ సాంప్రదాయ దుస్తుల్లో వచ్చి స్వామివారి దర్శనం చేసుకుని అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. భక్తులందరికీ తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు.

# ఘనంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు



మేళ్లచెరువు జూలై 12 ప్రభాతవార్త

శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ ంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకృష్ణ ఆలయంలో శనివారం సందర్భంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, అభిషేకములు, మంగళ హార తులు, పల్లకీ సేవలు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహన కృష్ణమాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్‌కు మారాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# నోటీసులు ఇవ్వకుండా భూములు ఎలా కొలుస్తారు

మంథని ప్రభాతవార్త

భూములను రెవెన్యూ అధికారులు కొలవాలంటే ముందుగా ఆ భూమి పక్కనున్న రైతులకు నోటీసులు ఇవ్వాల్సి ఉండగా అలా ఇవ్వకుండా తమకు ఇష్టమైన వారి కోసం భూములను సర్వేలను తీసుకొని వచ్చి ఎమ్మార్వో కొలిపించడం ఏమిటని ఆ గ్రామ రైతులు కారంగుల సురేష్ బడికెల సతీష్ లు ప్రశ్నించారు. శనివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంథని మండలం నాగారం రెవెన్యూ గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 147 లో ఉన్న 12 ఎకరాల భూమిలో మూడు ఎకరాలను పోతారం గ్రామానికి చెందిన జాగిరి సదానందం యాదవ్ కొనుగోలు చేసిన వెంటనే అట్టి భూమిని పక్కనున్న రైతులకు ఎలాంటి నోటీసులు




ఇవ్వకుండా మిట్ట మధ్యాహ్నం జాగిరి సదానందం యాదవ్ కారులో వచ్చి ఎలా కొలుస్తారని అన్నారు. మంత్రి మండలంలో అనేకమంది రైతులు అనేక సమస్యల కోసం ఎమ్మార్వో కు దరఖాస్తు చేసుకున్న ఇప్పటివరకు ఏ రైతుల భూముల్లో తాసిల్దార్ సర్వే చేయలేదని కానీ కేవలం జాగిరి సదానందం యాదవ్ భూమిని మాత్రమే ఎందుకు కొలువాల్సి వచ్చిందో తెలుపాలన్నారు. పక్కనే ఉన్న బడికెల మల్లయ్య, బడికెల ఎల్లయ్య భూములలో వ్యత్యాసాలు ఉన్నాయని అర్జీ చేసుకున్న కూడా ఇప్పటివరకు మోకా ఇంక్వైరీ చేయలేదన్నారు. కేవలం సదానందం భూమిని మాత్రమే కొలిచి తమలాంటి పేద రైతులను పట్టించుకోకపోవడం బాధాకరంగా ఉందన్నారు. తాసిల్దారుగా రైతులందరికీ ఒకే రకంగా చూడాల్సి ఉండగా కొంతమంది రైతులకు సంబంధించిన భూమి శ్రీపాద బైపాస్ లో కోల్పోతుండగా వారికి నాలా కన్వెన్షన్ చేయడం జరిగిందన్నారు. గతంలో రామగుండంలో తాసిల్దారుగా పనిచేసిన సమయంలో సర్టిఫికెట్లను సైతం తారుమారు చేసి ఆ బాధితులకు తీరని అన్యాయం చేశారన్నారు. ఒక్క సదనం భూమిని ప్రత్యేకంగా కొలవడంలో ఆంతరం ఏమిటని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రైతులు బుద్ధార్థి సత్తయ్య భూపతి నరేష్ ఉన్నారు

# ఊదరకొట్టే ఉపన్యాసాలు కాదు... అర్హులకు సంక్షేమ పథకాలు ఇవ్వండి

## ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం అధికార పార్టీ ప్రజాప్రతినిధులు తమ ప్రభుత్వం నుండి ప్రతి సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయని, ఈ ప్రాంతమంతా అభివృద్ధి జరుగుతుందని తెల్లారి లేవగానే ఊదరకొట్టే ఉపన్యాసాలు తప్ప ఈ ప్రాంత ప్రజలకు చేసేది ఏమి లేదని, ఉపన్యాసాలు కాదు... అర్హులకు సంక్షేమ పథకాలు ఇవ్వాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. ప్రజాపాలన, మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులు ఇక జారీ చేయరా అని దినేష్ ప్రశ్నించారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 50 డివిజన్లకు చెందిన ప్రజలు రేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం 2024 జనవరిలో నిర్వహించిన ప్రజాపాలన, మీ సేవ కేంద్రాల ద్వారా 11 వేల మంది దరఖాస్తు చేసుకుంటే అధికారులు కేవలం 14 వందల మందికి మాత్రమే రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని ప్రకటించారని, ఇంకా 9600 మందికి రేషన్ కార్డులు ఎప్పుడు ఇస్తారో ప్రభుత్వం, పౌరసరఫరాల, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. గతంలో నగర పాలక సంస్థ అధికారులు ప్రజాపాలన పేరుతో హడావిడి చేస్తూ నానా హంగామా సృష్టిస్తూ రేషన్ కార్డులు ఒకటే రోజులో ఇచ్చినట్టు చేశారని ఆయన ఏద్దేవా చేసారు. నగరంలో ఉన్న పేద ప్రజలు రేషన్ కార్డులు లేక అనేక అవస్థలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాపాలనలో అందించిన 7749 దరఖాస్తుల డాటా ఎంట్రీ ప్రభుత్వ ప్రత్యేక యాప్‌లో అఫ్ లోడ్ చేసి సంవత్సరం గడిచినా ఇప్పటి వరకు ఎందుకు రేషన్ కార్డులు మంజూరు చేయలేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మీ సేవ కేంద్రాల ద్వారా 3400 దరఖాస్తు చేసుకుంటే 14 వందల మందికి ఇవ్వడం జరిగిందని రెవెన్యూ అధికారులు ప్రకటన చేయడం విచిత్రంగా ఉందని, మొత్తం దరఖాస్తులను విచారణ జరపడంలో అధికారులు వైఫల్యం వల్లే అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు కాలేదని ఆయన ఆరోపించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబానికి అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో ఉన్న పేద ప్రజలందరికీ రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని ఆయన ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు.

# క్రెచ్ సెంటర్ ఏర్పాటు పనులను పరిశీలించిన అధికారులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్న క్రెచ్ సెంటర్ (చిన్నారుల సంరక్షణ కేంద్రం) ఏర్పాటు పనులను అధికారులు శనివారం పరిశీలించారు. జీఎం కార్యాలయంలో పని చేస్తున్న మహిళా ఉద్యోగుల చిన్నారుల గురించి బెంగ అక్కర్లేకుండా ఉద్యోగం చేసే మహిళలు పిల్లల ఆలనాపాలనా చూసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారని యాజమాన్యం గుర్తించి, పని ప్రదేశాల్లో క్రెచ్ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని తెలిపారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వహణ విషయంలో పురుషులతో పోలిస్తే మహిళకు కొన్ని సవాళ్లు ఎదురవుతాయని, ఇంటి బాధ్యతలు చూసుకోవాలని, పిల్లల ఆలనాపాలనా వారి మీదనే ఉంటుందని, వీటన్నింటిని చూసుకుంటూనే ఉద్యోగం చేయాల్సి ఉంటుందని, పిల్లలు కాస్త పెద్దవాళ్లు అయితే పర్లేదు కానీ, నెలల పిల్లలు ఉన్న తల్లులకు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడం కత్తి మీద సాము లాంటిదేనని తెలిపారు. ఇంట్లో పిల్లలను చూసుకునే వారు ఉంటే పర్లేదని, లేదంటే ఉద్యోగం మానేయాల్సిన పరిస్థితి తలెత్తుందని, ఈ సమస్యను పరిష్కరించడం కోసం సింగరేణి ఆర్జీ 1 యాజమాన్యం ఈ క్రెచ్ సెంటర్ ఏర్పాటు చేయటం మహిళా ఉద్యోగులకు ఒక గొప్ప వరం లాంటిదని తెలిపారు. త్వరలో ఈ కేంద్రం పనులు పూర్తి చేసుకొని జీఎం చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 ఎస్ఓటూజీఎం ఆంజనేయప్రసాద్, డిజీఎం ఫారెస్ట్ బానోతు కర్ణ, డిజీఎం సివిల్ వరప్రసాద్ తదితరులున్నారు.

# విత్తన బంతుల తయారీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



మంజు అబాకస్ అకాడమీ ఆధ్వర్యంలో విత్తన బంతుల తయారీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. సేవ్ నేచర్, సేవ్ ఫ్యూచర్ నినాదంతో వనజీవి రామయ్యను ఆదర్శంగా తీసుకొని మొక్కలు పెంచాలని, అబాకస్ విద్యార్థులతో విత్తన బంతుల తయారీ కార్యక్రమం నిర్వహించినట్లు మంజు అబాకస్ అకాడమీ నిర్వాహకురాలు మంజు తెలిపారు. ఈ విత్తన బంతులలో జామ, సపోటా, నారింట వంటి పశుపక్షాదులకు ఉపయోగపడే విధంగా తయారు చేయడం జరిగిందని తెలిపారు. ఈ విత్తన బంతులను ఓబి డంపు యార్డ్‌లో వేయడం జరుగుతుందని చెప్పారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షున్ని సన్మానించి నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన ఎన్.రామచంద్ర రావును హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ శనివారం కలిశారు. శాలువా కప్పి, పూలబొకే అందజేసి శుభా కాంక్షలు తెలిపారు. రాజకీయ పరిస్థి తులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సౌమారపు లావణ్య, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసిపేట శివాజీ, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దపల్లి రవీందర్, మాజీ జిల్లా కార్యదర్శి మహావాది రామన్న, మాజీ మండల అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ దాసరి శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు గోపగోని నవీన్ గౌడ్, నాయకులు తదితరులున్నారు.



# ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.




నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాలకుర్తి మండలంలో ఉన్న యూనివర్సల్ ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్ జిల్లాల ప్రశాంత్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొరింగల సురేష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో స్కూల్ ముందు ధర్నా నిర్వహించి, పాఠశాలను బంద్ చేయించి విద్యార్థులను ఇంటికి పంపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో శనివారం సెలవును ప్రకటించినప్పటికీ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి రెండో శనివారం కూడా విద్యార్థులకు సెలవు దినాన్ని ప్రకటించకుండా స్కూల్ నడిపించడం సరైంది కాదని వారు మండిపడ్డారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా రెండో శనివారం రోజున సెలవు ఉన్నప్పటికీ కూడా నిబంధనలకు విరుద్ధంగా యూనివర్సల్ ప్రైవేట్ పాఠశాల నిర్వహిస్తున్నారని, దీనిపై సమాచారం కొరకు డీఈఓకి కాల్ చేసినప్పటికీ కూడా స్పందించకపోవడంలో ప్రైవేట్ పాఠశాలలకు డిఈఓకి ఎంత చక్కటి అనుబంధం ఉన్నదో స్పష్టంగా కనబడుతుందని అన్నారు. ఇప్పటికైనా సెలవు దినం రోజున పాఠశాలను నిర్వహిస్తున్న వారిపై విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

# ఘనంగా చిరుమిల్ల రాకేష్ జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఉప్పు శివకుమార్, బోయిని మనోజ్ ఆధ్వర్యంలో టిఎస్ టిఎస్ మాజీ చైర్మన్ డాక్టర్ చిరుమిల్ల రాకేష్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ మాట్లాడుతూ చిరుమిల్ల రాకేష్ మరెన్నో పుట్టినరోజు రోజులు జరుపుకోవాలని, నిండునూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, జీవితంలో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పెద్ది వెంకటేష్, పస్తం హనుమంతు, పెంచాల శ్రీధర్, పుదారి శేఖర్, స్వామి, సింగిల్ విండో డైరెక్టర్ మేకల కుమార్, రాష్ట్ర నాయకులు కర్రె దేవేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కొమరయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వైద శ్రీనివాస్, బొడ్డుపల్లి రాములు, విద్యాసాగర్, పెంచాల శ్రీకాంత్, గోవర్ధన్, ముత్యం లక్ష్మణ్ గౌడ్, వంశీ, వేముల నాగరాజు, కుక్క మనోజ్, రాజు, సుమన్ తదితరులున్నారు.

# పిల్లలందరినీ అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

అంగన్‌వాడీ కేంద్రాలు పిల్లలకు పూర్వక ప్రాథమిక విద్యతోపాటు పోషకాహారం అందించడం జరుగుతుందని, ఐదేళ్లలోపు పిల్లలందరిని తప్పనిసరిగా కేంద్రాలకు పంపాలని అల్లూరు ఎస్టీ కాలనీ 1 అంగన్‌వాడీ టీచర్ శైలజ అన్నారు. శనివారం అమ్మ మాట అంగన్‌వాడీ బడిబాట నిర్వహించారు. చిన్నారుల చిరునవ్వులకు చిరునామాగా అంగన్‌వాడీ కేంద్రాలు నిలుస్తున్నాయని చెప్పారు. చదువు, పోషకాహారంతోపాటు ఆరోగ్య సంరక్షణ అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్నామని అన్నారు. అందుకే పిల్లలందరినీ అంగన్‌వాడీలలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు కల్పన, సరస్వతి, స్వప్న, సారమ్మ తదితరులున్నారు.



## బీసీలను మరోసారి మోసం చేసేందుకు కొత్త డ్రామాకు తెరలేపిన ప్రభుత్వం



*రాజాపేట, జూలై 12 ప్రభాతవార్త*

ఆర్డినెన్స్ పేరుతో బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త డ్రామాకు తెరలేపిందని రాజపేట మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆరోపించారు. రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ అధ్యక్షతన ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తూ ఓసీల సంఖ్యను పెంచుకోవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను ఒక ఆట వస్తువుగా పరిగణిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రటరీ సంధిల భాస్కర్ గౌడ్, తాజా మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, యువజన అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్, జలసాధన సమితి అధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్, బీసీ సంఘం మండల నాయకులు గోపగాని యాదగిరి గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, పట్టణ అధ్యక్షుడు బెడిదే వీరేశం, ఆత్మ డివిజన్ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్ రెడ్డి, మహేంద్ర యువసేన మండల అధ్యక్షుడు బిళ్ళకుదురు రాజు పిఏసిఎస్ డైరెక్టర్ మరల నాగరాజు, సీనియర్ నాయకులు అంకతి సుదర్శన్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొమ్ము పాండ్, కర్రె కనకయ్య,గంధ మల్ల సురేష్, యువ నాయకులు వరివడ్ల బాలకృష్ణ, విష్ణు,మోత్కుపల్లి బాలకృష్ణ పాల్గొన్నారు

## సేవలందించిన శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందం



*రాజపేట, జూలై 12 ప్రభాతవార్త*

రాజపేట మండల కేంద్రానికి చెందిన శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందం శనివారం యాదగిరిగుట్టలో సేవ చేశారు. ఉదయం 7 గంటల నుండి ప్రధాన ఆలయంలో 9 మంది మహిళల భక్త బృందం ఈ సేవలో పాల్గొన్నారు. ఏకరూప దస్తులు గుర్తింపు కార్డులను ధరించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధాన ఆలయంలో స్వామివారి దర్శనానికి మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చే విఐపి, బ్రేక్ దర్శనం, ధర్మ దర్శనం సర్వ భక్తులకు దర్శనంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో వెంకట్రావు ఆదేశాల మేరకు డిఇఓ దోర్భల భాస్కర శర్మ, ఆలయ ఏఈఓ జూసెట్టి కృష్ణ, సూపరిండెంట్ మహేష్ ల పర్యవేక్షణలో ఈ భక్త బృందం సేవలో పాల్గొన్నారు. ప్రధాన ఆలయంలోని గర్భాలయం ముందు, ఆండాళ్ అమ్మవారి ఆలయం వద్ద, ప్రధాన హుండీ వద్ద, ఎగ్జిట్ మార్గంలో, పలు క్యూ లైన్ ల వద్ద నిలబడి శ్రీ శ్రీమన్నారాయణ భక్తులు సేవలో పాల్గొన్నారు. శ్రీ స్వామివారికి, దర్శించుకునే భక్తులకు సేవలు చేయడం చాలా ఆనందాన్ని కలిగించిందని అవకాశం వచ్చినప్పుడల్లా తప్పకుండా సేవలో పాల్గొననున్నట్లు రాజాపేట శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందం తెలిపారు. దేవస్థాన అధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పారు. ఉప్పల స్వప్న, నాళ్ళ పద్మ, బిర్రు భాగ్యలక్ష్మి ్మ, రేపాక భాగ్యలక్ష్మి ్మ, పెంట రజిత, మిట్టపల్లి పుష్ప, చామకూర అరుణ, జె.రజిత, టి. సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు. ప్రతి శనివారం రాత్రి రాజపేటలోని మహిమ నేత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సహస్ర నామార్చనలు చేస్తున్న శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందం స్వామివారి ఆలయంలో సేవ చేసే భాగ్యం కలిగిందన్నారు. శ్రీ శ్రీమన్నారాయణ భక్తబృందం అందించిన సేవల పట్ల ఆలయ అధికారులు అభినందనలు తెలిపారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*తుర్కపల్లి, జూలై 12 ప్రభాత వార్త*

త్తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పుట్ట ఐలయ్య ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి పల్లె పహాడ్ మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పుట్ట కృష్ణ ,పుట్ట మల్లేష్ ,పుట్ట ఆంజనేయులు ,జర్నలిస్టులు పెండెం రవి, ఆరే

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*తుర్కపల్లి, జూలై 12 ప్రభాత వార్త*



ములకలపల్లి గ్రామానికి చెందిన గడ్డమీద శ్రీకాంత్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి బాలు యాదవ్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి ,డాక్టర్ బాలయ్య ,ప్రవీణ్, ఐలేష్ పాల్గొన్నారు

## శ్రీ స్వామివారి సేవలో డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి





*యాదగిరిగుట్ట, జూలై 12 ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి వారిని తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ డాక్టర్ జి.చంద్రశేఖర్ రెడ్డి శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా ప్రధానాలయంలో స్వయంభువుల దర్శనం చేసుకోగా ఆలయ మర్యాదలతో అర్చక స్వాములు అధికారులు స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంలోని అంతరారంలో శ్రీ స్వామివారి వద్ద అష్టోత్తర పూజలను అర్చక స్వాములు నిర్వహించారు. ఆలయ ముఖ మంటపంలో ధ్వజస్తంభ దర్శనం సువర్ణ పుష్పార్చన మూర్తుల దర్శనం చేసుకొని సువర్ణ పుష్పార్చన చేశారు. వేద ఆశీర్వచనం మంటపంలో అర్చక బృందం వేద ఆశీర్వచనం చేసి సత్కరించగా ఆలయ అధికారులు అభిషేక లడ్డు ప్రసాదం అందజేశారు. స్వామి వారి దర్శనం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి లు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. డీఈఓ దోర్భల భాస్కర శర్మ, రాజన్ బాబు, ఆర్ఐ శేషగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పుడు నాటే మొక్కలు భావితరానికి ఫలాలను అందిస్తాయి

*తుర్కపల్లి ,జూలై 12 ప్రభాత వార్త*

ఇప్పుడు నాటే మొక్కలు రేపటి భావితరానికి ఫలాలు అందిస్తాయని జిల్లా నాబార్డ్ డీడీఎం రవీందర్ నాయక్ అన్నారు. శనివారం గోపాల్పూర్ గ్రామంలో నాబాడు సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తల్లి పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. నాబార్డ్ ఏర్పడి 44 సంవత్సరాలు అయిన సందర్భంగా తల్లి పేరు మీద మనం ప్రతి ఒక్కరం ఒక మొక్క నాటి మన తల్లి మీద ఉన్న ప్రేమను మొక్కపై చూపించి పెంచాలన్నారు. వాటర్ షెడ్ లో పెంచిన మొక్కలు రేపటి భావితరానికి పనులను అందిస్తాయన్నారు వాటర్ షెడ్డు పండ్ల వల్ల భూగర్భ జలాలను పెంచడమే కాకుండా భూమి కూత వ్యవసాయ ఉత్పత్తులను పెంచుటకు ఆధునిక పంటలను పండించుటకు మంచి సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మారి సంస్థ ప్రోగ్రాం మేనేజర్ మారపాక వెంకట్, మల్లేష్, చిన్న లక్ష్మాపూర్ వాటర్ షెడ్ కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, భీమరి కుమార్, లలిత, నారం పెద్దలు, కొమరయ్య, నర్మదా, ఓజందర్, మోత్కుపల్లి నర్సింలు, రైతులు పాల్గొన్నారు

## బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ హర్షణీయం

*ఆలేరు జులై 12 ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని ఇచ్చిన మాట ప్రకారం రేవంత్ సర్కార్ ఎన్నికల్లో రిజర్వేషన్ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం అభినందనీయమని కాంగ్రెస్ మండల నాయకులు బుగ్గ నవీన్ అన్నారు. శనివారం ఆలేరు పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బీసీ లకు పెద్ద పీఠ వేయాలనే ఉదేశ్యం తో కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా దేశంలో ఎక్కడ లేని విధంగా కులగణన చేసి బీసీ లకు 42శాతం రిజర్వేషన్ కోసం అసెంబ్లీ తీర్మానం చేసి రాష్ట్రపతి కి పంపిన ఇంకా స్పందన లేకపోవడంతో నిన్న జరిగిన తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించడం హర్షణీయం అని, దీని ద్వారా బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అర్థం అవుతుందని అన్నారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం ప్రత్యేక ఆర్డినెన్స్ నిర్ణయానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రులకు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కి కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ఆలేరు నియోజకవర్గ బీసీ ల పక్షాన ధన్యవాదాలు తెలిపారు

## పోగొట్టుకున్న పర్సును అందించిన హోంగార్డు శ్రీశైలం

*యాదగిరిగుట్ట, జూలై 12 ప్రభాతవార్త*



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి వారి దర్శనానికి వచ్చిన ఖమ్మం జిల్లా భక్తురాలు పోగొట్టుకున్న డబ్బులు, విలువైన గుర్తింపు కార్డులు ఉన్న పర్సును హోంగార్డు శ్రీశైలం అందజేసి తన నిజాయితీని వృత్తి ధర్మాన్ని చాటుకున్నారు. శనివారం శ్రీ స్వామి వారి దర్శనమనంతరం కొండ కింద ప్రసాద వితరణ కేంద్రం వద్ద భోజనం చేస్తున్న సమయంలో ఖమ్మం జిల్లా కు చెందిన కృష్ణవేణి భక్తురాలు తన పర్సు ను పోగొట్టుకున్నారు. ఆ సమయంలో విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డు శ్రీశైలం పర్సును తీసుకొని పోగొట్టుకున్న భక్తురాలు వివరాలు సేకరించి తిరిగి అందజేశారు. పర్సులో పదివేల రూపాయల నగదు, విలువైన గుర్తింపు కార్డులు ఉన్నట్లు భక్తురాలు తెలిపింది. నిజాయితీని చాటి, వృత్తి ధర్మం పాటించిన హోంగార్డు శ్రీశైలం ను ప్రత్యేకంగా అభినందించారు.

## బీసీలకు రిజర్వేషన్ ఆర్డినెన్స్ పట్ల సంబరాలు

*రాజాపేట,జూలై 12 ప్రభాతవార్త*

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ శనివారం రాజపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. రాజాపేట మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి,ఇంచార్జి ఖాలీద్ అహ్మద్ ల ఆదేశాల మేరకు మంత్రి వర్గ సమావేశంలో బీసీ లకి స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని చారిత్రాత్మక ఆర్డినేన్స్ ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, జిల్లా ఇంచార్జ్ దుబ్బాక చంద్రిక, కొత్తకురుమ యశ్వంత్, ఆలేరు అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు మంగ కిరణ్ ల పిలుపుమేరకు రాజాపేట మండల కేంద్రంలో , మల్లికార్జున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ అధ్యక్షుడు కటకం ప్రశాంత్,కటకం గణేష్, కలకుంట్ల సంపత్, లాలి, అశోక్,బాలాజీ,సాయి,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# మానుకోట నియోజకవర్గంలో ఆసుపత్రులను అభివృద్ధి చేయాలి

**-ఆరోగ్యశాఖ మంత్రికి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే మురళినాయక్**



మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: మహబూబాబాద్ నియోజకవర్గంలో ఆసుపత్రులను అభివృద్ధి చేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ కోరారు. శనివారం రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల గ్రామాల నుండి పేదలు ఆసుపత్రులకు చేరుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేద ప్రజల సౌకర్యార్థం నెల్లికుదురు మండలకేంద్రంలో ప్రైమరీ హెల్త్‌సెంటర్‌ను 30పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని, గూడూరు మండలకేంద్రంలో 30పడకల ఆసుపత్రిని 50పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్ది పేదలకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రిని కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి వీలైనంత త్వరగా చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.




## వ్యాయామంతో మానసిక ఉల్లాసం

**-పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి**

మహబూబాబాద్ టౌన్,జూలై12,ప్రభాతవార్త:



ప్రతిరోజు వ్యాయామం చేయడం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని మహబూబాబాద్ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం పోలీస్ సిబ్బంది, స్పెషల్‌పార్టీ పోలీసులతో కలిసి పట్టణ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి స్థానిక ఎన్.టిఆర్ స్టేడియం వరకు అక్కడి నుండి తిరిగి పోలీస్ స్టేషన్ వరకు 5కిలోమీటర్ల మేర రన్నింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నేటి సమాజంలో ఉద్యోగ బాధ్యతలో క్షణం తీరిక లేకుండా ఉండే పోలీస్ అధికారికి వ్యాయామం ఎంతో అవసరం అన్నారు. వ్యాయామంతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందుతుందని తద్వారా ఉద్యోగాల్లో చక్కటి ఫలితాలు సాధించవచ్చన్నారు. ప్రతి ఒక్కరు వ్యాయామం పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల నూతన కమిటీ ఎన్నిక

**-అధ్యక్షునిగా కత్తి కిరణ్‌కుమార్‌గౌడ్ నియామకం**

నర్సంపేట, జులై 12, ప్రభాతవార్త

మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో ఎన్నికైంది. నూతన అధ్యక్షుడిగా లక్నెపల్లి గ్రామానికి చెందిన కత్తి కిరణ్‌కుమార్‌గౌడ్ ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా గజ్జి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా పెండ్యాల మధు, బానోతు రాములు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బొజ్జ ఐలయ్య, దౌడు భాస్కర్, కోశాధికారిగా దూపటి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా పసునూటి వెంకటేశ్వర్లు, కార్యదర్శులుగా అజ్మీర రాజు, ఎర్రం మోహన్, భూక్య శివ, బానోతు ఈర్యలు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఆరెల్లి నరేష్, బుడిగొండ బిక్షపతి, జరుపుల భద్రు, బానోతు రమేష్, పోలపెల్లి బిక్షపతి, దారావత్ రాజులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో మండలంలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని తనపై నమ్మకంతో మండల పార్టీ అధ్యక్షునిగా నియమించిన ఎమ్మెల్యే మాధవరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.



## దుగ్గొండి కాంగ్రెస్ మండల కమిటీ ఎన్నిక

దుగ్గొండి, జులై 12, ప్రభాతవార్త



దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా చుక్క రమేష్ ఎంపికయ్యారు. శనివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు దుగ్గొండి మండల కాంగ్రెస్ కమిటీని ఎంపిక చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చెన్నారి కిరణ్‌రెడ్డి, ఒలిగె నర్సింగరావు, ఇంగోలి రాజేశ్వర్‌రావు, ఉపాధ్యక్షులు శామ శోభన్‌బాబు, నల్ల వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి అజ్మీర రవీందర్‌నాయక్, కార్యదర్శులు అమ్ముగోపాత్, ప్రచార కార్యదర్శి కూరతోట సురేష్, కోశాధికారి జంగిలి రవి, కార్యవర్గ సభ్యులు, హుస్సేన్‌పల్లి విరాట్, గిన్నె స్వామి, రేవూరి వెంకట్‌రెడ్డి, యార రవి, నల్ల యాదిరెడ్డి, ఎర్ర యాదిరెడ్డి, వేములపల్లి ఓదేలు, పుప్పాల శ్రీను, పరపాటి ప్రభాకర్‌రెడ్డిలను మండల కమిటీ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చుక్క రమేష్ మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా బిజెపి అధ్యక్షుడిగా ఎంపిపిగా తాజామాజీ సర్పంచ్‌గా సేవలు అందించారన్నారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పటుపడుతామన్నారు. ఆరు గ్యారంటీలు ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరిచే విధంగా కృషి చేస్తామన్నారు. నా ఎన్నికకు సహకరించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సేవలు అందించినందుకు గాను అధ్యక్షునిగా ఎంపిక చేశారన్నారు.

## గంజాయి తాగినా విక్రయించినా కఠిన చర్యలు తప్పవు: ఎస్ఐ

మునగాల జులై 12 ప్రభాతవార్త

గంజాయిని తాగినా, విక్రయించినా కఠినచర్యలు తీసుకుంటామని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గంజాయిని తాగి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల బారిన పడితే నేరాలు చేస్తారని వాటి నియంత్రణకు పోలీసులకు సహకరించాలన్నారు. గంజాయి మత్తులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు.పాశ్చాత్య దేశాల సంస్కృతి మన దేశంలో విచ్చలవిడిగా సాంకేతిక రంగం ద్వారా వారి దురలవాట్లను మనకు రుద్దే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మంచిని తీసుకుని చెడును వదిలేయాలని సూచించారు. యువత చదువు, క్రీడలు తప్పా ఇంకో ఆలోచన దరికి చేర నీయొద్దన్నారు.యువత గంజాయి మత్తులో జీవితాలు నాశనం చేసుకుని కుటుంబాలకు శోకం మిగిల్చవద్దని సూచించారు.

### వికలాంగుల మహాగర్జను విజయవంతం చేయాలి

మునగాల జులై 12 ప్రభాతవార్త



వికలాంగుల మహాగర్జన ను విజయవంతం చేయాలని వికలాంగుల జిల్లా అధికార ప్రతి నిధి పేరెల్లి. బాబు కోరారు ఈనెల 14న జివి మాల్ లో జరిగే వికలాంగుల మహాగర్జనకు వికలాంగులు ఐక్యంగా తరలిరావాలన్నారు.పద్మశ్రీ అవార్డు గ్రహీత మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే పోరాటానికి భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ పక్షాన సంపూర్ణ మద్దతును తెలుపాలన్నారు. ఈ నెల 14న సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సుకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నాయకులు కార్యకర్తలు చేయూత పెన్షన్ దారులైన వృద్ధులు వితంతువులు వికలాంగులు బీడీ కార్మికులు గీతా కార్మికులు భారీ సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

## స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్స్‌లో ప్రవేశాలకై ఎంపికలు

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై12,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర క్రీడాసంస్థ హైద్రాబాద్ వారిచే నిర్వహించబడుతున్న గచ్చిబౌలి స్టేడియం, ఎల్.బి స్టేడియం స్పోర్ట్స్ సెంటర్ నందు 2025-26సంవత్సరానికి గాను ప్రవేశాలకై ఎంపికలు నిర్వహించడుతున్నాయి. గచ్చిబౌలి స్టేడియం నందు హాకి అకాడమికి బాలురు 24, బాలికలు 24, అథ్లెటిక్స్ అకాడమి బాలుర 15, బాలికలు 15, ఎస్.బి స్టేడియం నందు హ్యాండ్ బాల్ అకాడమి బాలురు 14, ఫుట్‌బాల్ అకాడమి బాలురు 24ప్రవేశాల కొరకు ఈ నెల 15, 16తేదీల్లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ గచ్చిబౌలి, ఎల్.బి స్టేడియం నందు హాజరు కావాలన్నారు. ఈ ప్రవేశాల్లో పాల్గొనే అభ్యర్థులు వయస్సు 12 నుండి 16మధ్య ఉండాలి. తెలంగాణ క్రీడాకారులై ఉండాలి. ఎస్ఎస్ఎఫ్ సబ్ యూనియన్ నేషనల్, ఎస్‌జిఎఫ్ఐ నేషనల్స్, రాష్ట్ర అసోసియేషన్ వారు నిర్వహించే స్టేట్ లెవల్ చాంపియన్‌షిప్‌లో పాల్గొన్న వారికి ప్రాధాన్యత ఉంటుంది. క్రీడల్లో పాల్గొన్న, విజయం సాదించిన ధృవీకరణ పత్రాలు, స్టడీ సర్టిఫికెట్, జనన ధృవీకరణ పత్రం, పాస్‌ఫొటోలు, ఆధార్‌కార్డు పత్రాలతో హాజరుకావాలని సూచించారు.

## టిడిపి అర్బన్,రూరల్ కమిటీలు ఏకగ్రీవం

మహబూబాబాద్ టౌన్,ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ జిల్లా అర్బన్, రూరల్ కమిటీలను స్థానిక పద్మశాలి భవన్‌లో శనివారం కొండపల్లి రాంచందర్‌రావు అధ్యక్షతన రాష్ట్ర పరిశీలకులు యానాల అనంతరెడ్డి పర్యవేక్షనలో కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టిడిపి పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులుగా బొమ్మ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా తాళ్ల శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రూరల్ కమిటీ అధ్యక్షులుగా బానోత్ హరికిషన్, ప్రధాన కార్యదర్శిగా కల్లెం మధుసూదన్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటనారాయణ, జిల్లా ఇంచార్జ్ భూక్య సునిత, ప్రేమ్‌చంద్‌వ్యాస్, కేసముద్రం మండలపార్టీ అధ్యక్షులు ఎల్లయ్య, ఇనుగుర్తి మండల అధ్యక్షులు వెంకన్న, ప్రధాన కార్యదర్శి పుల్లయ్య, పట్టణ ఎస్టిసెల్ అధ్యక్షులు బాలునాయక్, మహిళా అధ్యక్షురాలిగా మల్లం విజయలక్ష్మిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## యాదగిరి యుగేందర్‌కు విప్లవ జోహార్లు

బయ్యారం,జూలై12,ప్రభాతవార్త:

బయ్యారం మండల అఖిలభారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో వెంకట్రాంపురంలో కామ్రేడ్ దొరన్న స్మారక భవన్‌లో అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యాదగిరి యుగేందర్ సంతాప సభను శనివారం నిర్వహించారు. ఈ సంతాప సభలో ఏఐకెఎంఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు రామంద్ర మురళి, నందగిరి సత్యం, వల్లాల బిక్షం, తూముల నర్సింహారావు, దిడ్డి లింగయ్య, సమ్మక్క, జంగిలి అశోక్, లింగయ్య, సంపత్, వెంకటమ్మ, సాయమ్మ, సుజాతలు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

బయ్యారం,జూలై12,ప్రభాతవార్త:

మండలంలోని మిర్యాలపెంట గ్రామ పరిధిలోని సొంబతండాకు చెందిన గుగులోతు విజయ్ అనే వ్యక్తి కొద్ది సంవత్సరాలుగా తీవ్ర తలనొప్పితో బాధపడుతున్న క్రమంలో ఫిట్స్ వచ్చేవి. ఈ ఫిట్స్ తగ్గట్లేదని విజయ్ మనస్థాపం చెంది గురువారం పురుగులు మందు తాగాడు. విజయ్‌ను మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజిఎంకు తరలించారు. మరల తిరిగి మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతిచెందినట్లు మృతుని సోదరి బానోత్ దీప పిర్యాదు మేరకు బయ్యారం ఎస్సై తిరుపతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# గట్టుప్పల్ మండలంలో ఆర్ఎంపిల హవా...

**-అర్హతలేనివైద్యం....నిండుప్రాణాలతో చెలగాటం-మండలంలోని అన్ని ప్రైవేట్ వైద్య కేంద్రాలపై తనిఖీలు చేయాలి**

**-అర్హతలేని డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి**

*గట్టుప్పల్,12జూలై,ప్రభాతవార్త:*

నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండల కేంద్రంలో ప్రజల ఆరోగ్యాన్ని ఖాతరుకు గురిచేస్తున్న ప్రమాదకర పరిస్థితులు కొనసాగుతున్నాయి. అర్హతలేని ఆర్ఎంపి(రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్)

డాక్టర్లు మెడికల్ విద్యలేకుండానే గుణపాఠాలు చెబుతున్నారు. అవగాహన లేకుండా మందులు, ఇంజక్షన్‌లు ఇవ్వడం, శస్త్రచికిత్సలు చేయడంలాంటి క్లిష్టమైన చికిత్సలు చేయడం గమనార్హం. తక్కువఖర్చు చికిత్స పేరిట గ్రామీణులు వీరివద్దకు తరలివస్తున్నారు. కానీ అర్హతలతేని వైద్యం వల్లం అధిక డోసులు, ఇన్‌జక్షన్‌లు, మందులు ఇవ్వడంతో ఇన్‌ఫెక్షన్‌లు, తదితర సమస్యలు నెలకొంటున్నాయి. పలుసందర్భాల్లో ప్రాణాపాయానికి దారితీస్తున్నాయని మండలంలో విశ్వసనీయ సమాచారం. ఇటీవల కాటమయ్య బోనాల సందర్భంగా అత్తగారింటికి వచ్చిన లఘుని శేఖర్ అనే వ్యక్తికి హార్ట్‌ఎటాక్ రావడంతో అతడిని సమీపంలోని ఆర్ఎంపి డాక్టర్ పురుషోత్తం వద్దకు తీసుకెళ్లారు. కానీ పరిస్థితి తీవ్రంగా ఉన్నప్పటికీ అతను అర్హతకుమించి వైద్యం చేసి, రాసి ఇచ్చిన మందులు వేసుకోవడంతో నొప్పి పెరిగింది. దీంతో మళ్లీ అదే అర్ఎంపి వద్దకు శేఖర్‌ను తీసుకెళ్లారు. అప్పటికే ఆ వ్యక్తి మరణించగా, ఇంకాబ్రతికే ఉన్నాడంటూ బంధువులకు చెప్పి పెద్ద హాస్పిటల్‌కు తీసుకెళ్లమని తెలపడంతో, వారు మరోచోట ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు శేఖర్ అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. ఇది ఒక్క ఉదాహరణ మాత్రమే. ఇలాంటి ఘటనలు మండలంలో అనేకం.

**ప్రజల్లో ఆంధోళన, చర్యలకోసం ఉధ్యమం:**

ఈ నేపథ్యంలో యువజన సంఘాలు, సామాజిక కార్యకర్తలు ప్రజల్లో అవగాహన కల్పించేందకు ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని అంటున్నారు. ప్రాణాలపై



కోటిచేతిలో ఉల్లి పెట్టినట్లే ఇది అని ప్రజల్లో తీవ్ర స్పందన వ్యక్తమవుతోంది. ఇది ఒక్క కథ కాదు. ప్రతి గ్రామంలో నిత్య చరిత్ర. ప్రాణాలను కాపాడాల్సిన వైద్యం ప్రాణాలు తీసేదికగా మారకూడదు, ఈ సమస్యపై తక్షణ చర్య తీసుకోవడం అనివార్యం. గుట్టుప్పల్ మండలంలో ఆర్ఎంపిల ఆజమాయిషీపై అధికారుల మౌనం పట్ల ప్రజల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులు మౌనం వీడకపోవడానికి కారణాలే ఏమైనా ఉన్నాయా, ఎందుకు మౌనంవహిస్తున్నారు. ఏమైనా లాభాపేక్ష సంబంధాలు ఉన్నాయా అని ప్రజలు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అనర్హమైన ఆర్ఎంపిలు నిర్భయంగా పద్ధతిలేని వైద్యం చేస్తుండటంపై ప్రజల్లో ఆగ్రహం పెరిగిపోతుంది. వీరివల్ల ఇప్పటికే కొన్ని విషాథ సంఘటనలు నమోదు అవుతున్నా ఆరోగ్యశాఖ అధికారులు మాత్రం స్పందించకపోవడం స్థానికకులను తీవ్రంగా కలవరపెడుతోంది. పిట్టకింత బెల్లం-నాకింతబెల్లం అనే వ్యంగ్య పదం స్థానిక పరిస్థితిని బహిరంగం చేస్తోంది. ఇది కొందరు అధికారులు ఆర్ఎంపిల వద్దనుంచి లాభాలు పొందుతూ వారిపై చర్యలు తీసుకోకుండా ఉద్దేశపూర్వకంగా మూగబోయారని స్థానికులు భావిస్తున్నారు. వాస్తవానికి అర్హతలేని వ్యక్తులు వైద్య సేవల పేరుతో మానవ జీవితాలతో ఆటలాడటంపై బాధ్యత ఆరోగ్యశాఖ తీసుకోవాలి. అయినా వారు స్పందించకపోవడం బాధ్యతారాహిత్యమ్యేకాదు, ప్రజల జీవితాలకు ప్రమాదకరమని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు తమ విధులను సక్రమంగా నర్వర్తించకపోతే ప్రజలు



ప్రజాస్వామ్యా మార్గాల్లో పోరాటాలు చేయాల్సి వస్తుందని సామాజిక కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు.

**ఆర్ఎంపి పురుషోత్తం నిర్లక్ష్య వైద్యంపై కలెక్టర్ ,డిఎంహోచ్ఓకు వినతి**

ఇటీవల గట్టుప్పల్ మండలానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ పురుషోత్తం నిర్లక్ష్య వైద్యం కారణంగా మృతిచెందిన లగ్గోని శేఖర్ కుటుంబ సభ్యులు, మృతుడి భార్య లగ్గోని సంజుత పురుషోత్తంవపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓకు వినతి పత్రం అందజేశారు. తమకు జరిగిన అన్యాయం ఇంకెవరికీ జరుగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. పురుషోత్తం అవగాహన లేని వైద్యం వల్ల తన భర్త మరణించాడని, తాను, పిల్లలు పెద్ద దిక్కును కోల్పోయి అనాథలమయ్యామని కన్నీటిపర్యంతం అయ్యారు. న్యాయం కోరుతు కన్నీటి విన్నపం చేశారు. తన భర్త చనిపోయి ఇన్ని రోజులు అవుతున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై అనుమానం వ్యక్తం చేశారు. డబ్బులకు లాలూచిపడి వాస్తవాలను దాచే ప్రయత్నం చేస్తున్నట్టుగా అనిపిస్తుందని, మాకు న్యాయం కావాలని కోరారు. సంబంధిత అధికారులు తక్షణం చర్యలు తీసుకొని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు., మండలంలో అన్ని ప్రైవేట్ వైద్య కేంద్రాలపై తనిఖీలు చేయాలని, అర్హత లేని డాక్టర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని, గ్రామీణుల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# తొర్రూరు వార్త

## డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు

**ఎంపి,ఎమ్మెల్యే కృషి మరువలేనివి**

*నెల్లికుదురు,జులై 12,ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ప్రాథమిక అస్పత్రి(పిఎచ్‌సీ)ని 30పడుకల అస్పత్రికిగా అప్‌గ్రేడ్ చేయడంతోపాటు డయాలసిస్ పేషంట్లకు డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని స్దానిక ఎమ్మెల్యే డా. మురళినాయక్, స్దానిక ఎంపి, మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ చేస్తున్న కృషిని డయాలసిస్ పేషంట్లు మరువలేరని మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామానికి చెందిన డయాలసిస్ పేషంట్ పెరుమాండ్ల చంద్రమౌళి అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ.....అస్పత్రిని అప్‌గ్రేడ్ చేయడం కోసం స్దానిక ఎమ్మెల్యే వైద్యశాఖమంత్రి దామోదర రాజనర్సింహాను కలిసి వినతి పత్రం ఇవ్వడంతోపాటు అప్‌గ్రేడ్‌చేయాలని కోరడం, అదే విదంగా మండల కేంద్రంలో అప్‌గ్రేడ్ చేసిన వెంటనే డయాలసిస్ రోగులకోసం చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్‌తో ఎంపి బలరాం నాయక్ మాట్లాడి మండల కేంద్రంలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి కృషిచేస్తామని ఎమ్మెల్యే,ఎంపి భరోసా ఇవ్వడంపై డయాలసిస్ రోగులు ఎల్లవేళల రుణపడి ఉంటామని తెలిపారు.

## మనస్విని అభినందించిన గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు కిషన్

*ఇనుగుర్తి ప్రభాతవార్త జులై 12*



మండల కేంద్రానికి చెందిన కొణతం నరేందర్‌స్వప్న దంపతుల కుమార్తె మనస్విని పదవ తరగతి లో 581మార్కులు సాధించి ట్రిపుల్ ఐటి బాసర లో సీటు పొందటంతో గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు కిషన్ తన స్వగృహంలో శనివారం మిఠాయి తినిపించి అభినందించారు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తారని దానికి నీవే ఉదాహరణ అని ఉన్నతంగా చదువుకొని గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు కాగా ఇటీవల జిల్లా కలెక్టర్ చేత, స్థానిక ఎమ్మెల్యే చేత మనస్విని అభినందనలు అందుకున్నారు.

## అజయ్ మృతి బాధాకరం: కంకణాల

*చింతపల్లి,12జూలై,ప్రభాతవార్త:*



చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో సమైఖ్యనగర్ కాలనీకి చెందిన కూన అజయ్ మృతి బాధాకరమని బిఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం విధ్యుత్ ఘాతంలో మృతిచెందిన అజయ్ మృతదేహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. విధ్యుత్‌ఘాతంలో మృతిచెందిన అజయ్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కంకణాల వెంకట్‌రెడ్డి కోరారు. అజయ్ ఆత్మకు శాంతిచేకూరాలని కోరుకున్నారు. అనంతరం ఆదే గ్రామానికి చెందిన అనంతుల భిక్షమయ్య దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

*మర్రిగూడ,12జూలై,ప్రభాతవార్త:*

కంటిచూపు బాగుండాలనే చల్లని చూపుతో తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్‌పేరుతో ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర్ కంటి ఆసుపత్రివారి సౌజన్యంతోఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఉచిత కంటివైద్య శిభిరాలకు శ్రీకారం చుట్టారు. ఇప్పటివరకు నాలుగు విడతలుగా కంటివైద్య శిభిరాలు నిర్వహించి 682 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేశారు. మునుగోడులో నిర్వహించిన మొదటివిడత ఉచితకంటి వైద్యశిభిరంలో 216 మందికి, 2వ విడతలో 108మందికి, 3వ విడతలో చండూరు ప్రజలకు 129మందికి, నాంపల్లిలో నిర్వహించిన 4వ విడత వైద్యశిభిరంలో 229మందికి కంటి ఆపరేషన్‌లు పూర్తి చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి తల్లి, తండ్రికి పెద్ద కొడుకుగా మారి కంటిశస్త్ర



చికిత్సలు చేయిస్తున్నారు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి. ఆదివారం మర్రిగూడ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 5వ విడత ఉచిత కంటి వైద్యశిభిరానికి ఏర్పాట్లను స్థానిక నాయకులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ ఉచిత కంటి వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామాల్లో టామ్‌టామ్ వేయించి, ప్రచారం నిర్వహించారు నాయకులు. శిభిరానికి విచ్చేసే మర్రిగూడ మండల ప్రజలకు, రోగులకు, వారివెంట వచ్చేవారికి 2500మందికి భోజనానికి ముమ్మర



ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు, మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు కొడాల అల్వాల్‌రెడ్డి, మండలపార్టీల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, అధికారుల ఆధ్వర్యంలో ముమ్మర ఏర్పాట్లు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పిఏలు మధుగౌడ్, ప్రసాద్, ప్రదీప్ ఆధ్వర్యంలో సిఐ డి.రాజు, మర్రిగూడ ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి పర్యవేక్షణలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు బహుళ సంఖ్యలో పాల్గొని ముమ్మర ఏర్పాట్లు చేశారు.

## బిసిల విషయంలో కాంగ్రెస్,బిజెపి తోడు దొంగలే...

*కొండమల్లేపల్లి,12జూలై,ప్రభాతవార్త:*

బిసిలను మోసం చేయడంలో కాంగ్రెస్, బిజెపిలు రెండూ తోడు దొంగలని టిఆర్ఎస్ మండల యువజన ప్రధాన కార్యదర్శి కర్ణకంటి రజనీకాంత్ విమర్శించారు. నాటి పంచాయతీరాజ్ చట్టం ద్వారా కొన్ని వర్గాలకు స్థానిక సంస్థలల్లో రిజర్వేషన్ లేనివారికి 50శాతం ఉన్న రిజర్వేషన్ పెంచకుండా ఒక వర్గాన్ని సంతృప్తి పరచడంకోసంవారికి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించి నాడు బిసిలకు ఉన్న రిజర్వేషన్‌లు తగ్గించారని అన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం సాధారణ ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్ కల్పించడం అనే అంశాన్ని విస్మరించిందన్నారు. నానాటికీ రిజర్వేషన్ తగ్గుతూ వచ్చిందని, బిజెపి ప్రభుత్వం ఆనాడు అధికారంలోకి వచ్చాక బిసిల రిజర్వేషన కోసం ఎటువంటిచర్యలు తీసుకోకుండా పాతపద్ధతిని అనుసరించిందన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి, కాంగ్రెస్ పెద్దలు బిసిల రిజర్వేషన్ పెంచడంకోసం ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఈనాడు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని కపట ప్రేమ ఒలకబోస్తున్నార న్నారు. కాంగ్రెస్‌కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని, కోర్టులు, కేసులు, చట్టాలు అని కుంటి సాకులతో బిసిలకు అన్యాయం చేయాలని చూస్తే రాబోయే స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. బిజెపి నాయకులకు చిత్తశుద్ధి ఉంటే కేంద్రంపై ఒత్తిడి తెచ్చి బిసిలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు సాధించాలని డిమాండ్ చేశారు.

# అటవీశాఖ అధికారుల దాడులు నిలిపివేయాలి

## ఆదివాసీ సమాష్యలపై నిరంతర పోరాటం

## తుడుందెబ్బ ఆదివాసీ ఉద్యోగ సంఘం

*కొత్తగూడ ఆగస్టు 12 ప్రభాత వా తోడుబొమ్మల*



సాగుదారులపై అటవీశాఖ అధికారుల దాడులను నిలిపివేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఉద్యోగులు, ఆదివాసీ సంఘాల నాయకుల రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్క యాదగిరి, రాష్ట్ర కార్యదర్శి మల్లెల రాము , వట్టం సాయిలు, కల్తీ ఎల్లయ్య , చుంచు సారయ్య ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూము లన్నింటికి హక్కు పట్టాలు ఇవ్వాలని, సాగుదారులపై అటవీ అధికారుల దాడులను తిప్పి కొట్టాలని అన్నారు.ఆదివాసీలను భయభంత్రులకు గురి చేస్తున్న అటవీ అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. ఉమ్మడి మండలంలో ఆదివాసీ రైతులకు పట్టా బుక్ లు ఉన్న రైతు భరోసా అందడం లేదు అందరికి అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి . జీవో నెంబర్ 3 నీ పునరుద్ధరించే వరకు ఆదివాసీ సంఘాలు ఐక్యంగా పోరాడాలన్నారు. అంతే కాకుండా అన్ని ఏజెన్సీ చట్టాలను, జీవో లను పకడ్బందీగా అమలు చేసేవరకు సమిష్టిగా పోరాడుతామనీ పిలుపునిచ్చారు.ఆగస్టు 09 న కొత్తగూడ, గంగారం మండల కేంద్రాలో జరుపతలపెట్టినా ప్రపంచం ఆదివాసీ దినోత్సవనికి అన్ని గ్రామాల దొర పటేల్లు, ఆదివాసీ యువకులు,ఆదివాసీ ప్రజలు,విద్య వేత్తలు హాజరై విజయవంతం చేయాలనీ కొరకు. ఇదే రోజున అన్ని గ్రామాల ప్రజలు తమ గ్రామాల్లో ఆదివాసీ జెండాను ఎగురా వేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూర్క యాదగిరి,రాష్ట్ర కార్యదర్శి మల్లెల రాము, పూనేం సందీప్ దొర తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కొత్తగూడ, పెనక సతీష్ మండల తుడుం దెబ్బ నాయకులు, ఆదివాసీ ఉద్యోగులు వట్టం సాయిలు, కల్తీ ఎల్లయ్య, చుంచ సారయ్య దొర,సువర్ణపాక సమ్మయ్య, పూనేం రాం చందర్, వాసం కిసెందర్, జెజ్జరీ శివ క్రిష్ణ, ఈసం నర్సింగ రావు, డా.ప్నుల్స సాంబయ్య, పూనేం పూర్ణ చందర్,ఈసం రంగా రావు,తాటి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలి

## సూపరింటెండెంట్ ఇంజనీర్ విజేందర్ రెడ్డి

*కొత్తగూడ ఆగస్టు 12 ప్రభాతవార్త*

గౌరవ సూపరింటెండెంట్ ఇంజనీర్ మహబూబాబాద్ శ్రీ విజేందర్ రెడ్డి గారు కొత్తగూడ మండలంలోని గుండం గ్రామంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతులతో మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు. వ్యవసాయ పొలాల దగ్గర స్టార్టర్ లకు మరియు మోటార్ లకు ఎర్తింగ్ చేసుకోవాలని అలాగే ఇంటి దగ్గర కూడా ఎర్తింగ్ చేసుకోవాలని తెలిపారు. గుండం గ్రామంలోనీ రైతులకి ఉన్నటువంటి విద్యుత్ సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేలా ఏఈ కి సూచనలు అందించారు. ఈ వర్షాకాలంలో చెట్లు విరిగి లైన్ ల మీద పడడం లేదా లైన్ తెగి కింద పడిపోయినప్పుడు వెంటనే రైతులు తమ లైన్మెన్ లేదా తిని కి సమాచారం అందించాలని కోరారు.విద్యుత్ ప్రమాదాల సమయం లో విద్యుత్ టోల్ ఫ్రీ నంబర్ 1912 ఉపయోగించుకోవాలని తెలిపారు. కొత్తగూడ సెక్షన్ లో పనిచేస్తున్న ఇంజనీర్లకు మరియు విద్యుత్



సిబ్బందికి విద్యుత్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ డిఈ ఆపరేషన్ మహబూబాబాద్, సురేష్ ఏఈ మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు...

# ప్రతి షాప్ యజమాని సీసీ కెమెరాలు పెట్టుకోవాలి

*కొత్తగూడ ఆగస్టు 12 ప్రభాతవార్త*



షాపు యజమానులు సీసీ కెమెరాలు పెట్టుకోవాలని గూడూరు సర్కిల్ సీఐ సూర్య ప్రకాష్ సూచించారు. శనివారం మండల కేంద్రంలో వాళ్ళు షాపులను తనిఖీలు చేసి, షాపుల ముందు ఇష్టానుసారంగా వెహికల్ ను పెట్టవద్దని, పార్కింగ్ ప్లేస్ లో పెట్టాలని షాపు యజమానులకు హెచ్చరించారు. వాహనదారులు అన్ని ధృవపత్రాలు ఉండి నడపాలని , ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా నడపవద్దని సూచించారు. ఫర్టిలైజర్ షాపు ను తనిఖీ నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించాలని నకిలీ విత్తనాలు పురుగుమందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట కొత్తగూడ ఎస్ఐ కుషకుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివాసీ ఉద్యోగుల సంఘం అభినందన

*గూడూరు, జూలై 12, ప్రభాతవార్త*



ఆదివాసీ బిడ్డగా అటవీశాఖలో సుదీర్ఘకాల సేవలందించి ఇటీవల పదవీవిరమణ చేసిన కాక వీరయ్యను అదేవిధంగా మరో ఆదివాసీ బిడ్డ మండలంలోని రాజనపల్లి గ్రామం నుండి డాక్టరేట్ పట్టా పొందిన రేగ రమేష్వర్మకు ఆదివాసీ ఉద్యోగుల సంఘం మండలశాఖ ఆధ్వర ్యంలో ఘనంగా సన్మానించారు. ఈమేరకు శనివారం గూడూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. గూడూరు అటవీ డివిజన్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా విధులు నిర్వహిస్తూ తన సర్వీసును 42 సంత్సరాలు పూర్తి చేసుకున్న కాక వీరయ్య ఆ శాఖకు అందించిన సేవలను గుర్తు చేస్తూ అభినందించారు. అదేవిధంగా నిరుపేద కుటుంబంలో పుట్టి ఉన్నతవిద్యనభ్యసించిన రేగ రమేష్వర్మ ఇటీవల సైన్స్ విభాగంలో డాక్టరేట్ పట్టా పొందడం పట్ల అభినందిస్తూ వీరిద్దరిని పూలమాలలతో, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్తో పాటు అయిలబోయిన వీరయ్య, పెనక ప్రభాకర్, వెంకన్న, లక్ష్మయ్య, స్వామి, నర్సయ్య, రమేష్, భద్రి, ఎర్రయ్య, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## మృతుల కుటుంబాలకు పరామర్శ

*గూడూరు, జూలై 12, ప్రభాతవార్త*

గూడూరు గ్రామపంచాయతి పరిధిలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను, అదే విధంగా పలువురు క్షతగా త్రులను మాజీ ఎంపిపి నూనావత్ రమేష్నాయక్ శనివారం పరామర్శించారు. గూడూరుకు చెందిన డిఆర్డిపో సేల్స్ మెన్ రాయపురం సారయ్య ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎస్సీ కాలనీలో శనివారం మృతి చెందిన కొమ్ముల శ్రీను మృతదేహం వద్ద నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా చంద్రుగూడెం, కలకత్తతండాలకు చెందిన వ్యక్తులు ప్రమాదవశాత్తు గాయపడగా రమేష్నాయక్ వారిని కూడా పరామర్శించారు. ఆయనతో పాటు కన్నబోయిన వెంకన్న తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మహిళల గోరింటాకు సంబురాలు

*గూడూరు, జూలై 12, ప్రభాతవార్త*



ఆషాఢమాసంలో చేతులను ఎర్రగా పండించే గోరింటాకుకు మహిళలు ఎంతో ప్రాధాన్యతనిస్తారు. ఈ మాసంలో దాదాపు ప్రతి హిందూ మహిళ గోరింటాకును ముద్దగా చేసి చేతులకు ధరించడం పలు ప్రాంతాల్లో మనకు కనిపిస్తుంది. కాగా గోరింటాకును చేతులకు ధరించే ప్రక్రియను మహిళలు ఒక వేడుకలా చేసుకున్న సంఘటన శనివారం గూడూరులో జరిగింది. హిందూ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో గోరింటాకు ఉత్సవం పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మహిళలు గోరింటాకు చేతులకు ధరించి ప్రదర్శిస్తూ సందడి చేసారు.

## జిఎం పిఎస్ జిల్లా మహాసభజయప్రదం చేయాలి

*భువనగిరి ,జూలై 13 ప్రభాతవార్త :*

రాయిగిరి లింగ బసవ గార్డెన్ జూలై 22,23 తేదీలలో జరిగే గొర్రెలు,మేకల పెంపకందారుల సంఘం జి.ఎం.పి.ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు పిలుపునిచ్చారు.శనివారం భువనగిరి జిల్లా జిఎంపిఎస్ కమిటీ సమావేశం దయ్యాల నర్సింహ్మ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలకు గొల్ల,కురుమలు గొంగళ్ళు,డోలు,తాళం,గజ్జలు ధరించి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.గొల్ల,కురుమలు,గొర్రెల మేకల పెంపకందారులు తమ సమస్యల పరిష్కారానికై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.గొర్లు మేకలకు మేత,నీరు,వైద్యం,గొర్రెలకు భీమా,గొర్ల కాపరులకు 50సం. లకు పింఛన్లు,సబ్సిడీ రుణ ాలు,ఎక్స్రే షియో,చదువుకున్న యువతీ,యువకులు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గొల్ల కుర్మల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక సంఘం గొర్రెలు మేకల పెంపకందారుల సంఘ జిఎంపిఎస్ నని కొనియాడారు..రెండో విడత గొర్ల పంపిణీ నగదు బదిలీ ద్వారా అమలు చేస్తామని కామారెడ్డి బిసి డిక్లరేషన్ కాంగ్రెస్ మేనిఫెస్టో 15,16 పేజిలలో రెండు లక్షల నగదు బదిలీ అధికారంలోకి వచ్చిన మూడు నెలలలో చేస్తామని హామీ ఇచ్చిన హామీని అధికారం చేపట్టి 18 నెలలు అయినా అమలు చేయలేదని విమర్శించారు.రోగాలతో గొర్లు మేకలు చనిపోతున్నాయని ప్రభుత్వం నుండి ఎలాంటి మందులు అందడం లేదని అన్నారు.సంవత్సరానికి మూడుసార్లు నట్టల మందు వేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు జహంగీర్,నారి మల్లేశం,కడెం బీరప్ప,క్యాసాని నవీన్,బీమగోని బాలరాజు తదితరులుపాల్గొన్నారు

# బాలికల ఆశాదీపం బాలసదనం

## - మెరుగైన భవిష్యత్‌కి భరోసా కల్పన
## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
బాలికల సంరక్షణకు, వారి ఆనందంకోసం వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళ, శిశు, సంక్షేమ, వికలాంగుల, వయోవృద్ధులశాఖ నిర్వహిస్తున్న బాలసదనంలో 30సీట్లు ఖాళీగా ఉండగా 25మంది ఆశ్రయం పొందుతున్నారన్నారు. వారందరూ ఒకఆశ్రమం లో ఉంటున్నట్టు గా కాకుండా ఒక ఇంట్లో ఉన్నట్టు ఫీల్‌అయ్యేలా



చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. మంచి చదువు, ఆహ్లాద వాతావరణం, భోజనం వీటితో పాటు బాలికల రక్షణ కోసం బాలసదనంలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసామన్నారు. గోడల మీద ఆకర్షణీయమైన పెయింటింగ్ పనులు, మెరుగైన ఫ్లోరింగ్, ఇతర అత్యవసర వసతులతో బాలసదనం నవశోభను సంతరించుకుందన్నారు. జిల్లాకు చెందిన అర్హులైన బాలికలు అనగా తల్లిదండ్రులు లేనివారు, నిరాదరణకు గురైన బాలికలు ఇందులో వసతి పొందవచ్చన్నారు. మెరుగైన భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు 5వ తరగతి పూర్తిచేసిన వెంటనే బాలికలను 6వ తరగతికి కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల (కేజీబీవీ) బడులలో చేర్పించి, వారి విద్యాభ్యాసం నిరాటంకంగా కొనసాగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇది బాలికల ఉన్నత విద్యకు, ఉజ్వల భవిష్యత్తుకు ఒక బలమైన పునాది వేస్తుందన్నారు.

**- ఆధునిక సౌకర్యాలతో కూడిన వసతులు..: ఫ్లోరెన్స్ (జిల్లా సంక్షేమ అధికారి)**

ఇటీవల రూ.6.50లక్షల నిధులను కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మంజూరు చేయడం వల్ల ప్రభుత్వ బాలికల బాలసదనం (చిల్డ్రన్ హోమ్), ఇప్పుడు బాలికలకు సురక్షితమైన, సౌకర్య వంతమైన గృహంగా రూపుదిద్దుకుందని జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్ తెలిపారు. కలెక్టర్ చొరవతో ఇటీవల పూర్తిచేసిన అభివృద్ధి పనుల వల్ల బాలసదనంలోని నివాస వాతావరణం గణనీయంగా మెరుగు పడిందన్నారు. రంగురంగుల గోడలు, పరిశుభ్రమైన ఫ్లోరింగ్, సురక్షితమైన, రక్షణ వాతావరణం బాలికలకు మరింత ఆహ్లాదకరమైన అనుభూతిని కలిగిస్తున్నాయన్నారు. అంతేకాకుండ బాలికల హక్కులు, చట్టాలు, బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థపై అవగాహన వంటి ప్రేరణాత్మక సందేశాలతో కూడిన పెయింటింగ్‌లు బాలసదనంల ఆకర్షణీయంగా కనపడుతున్నా యన్నారు. బాలసదనంలో నివాసం, పౌష్టికాహారంతో కూడిన భోజనం, నాణ్యమైన విద్య, వినోదకరమైన కార్యక్రమాలు, మొదలైనవి పూర్తిగా ఉచితంగా కల్పిస్తున్నామన్నారు.



**- దరఖాస్తు చేసుకోవలసిన విధానం..:**

ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకునే ఆసక్తి గల, అర్హులైన బాలికల తల్లిదండ్రులు/సంరక్షకులు లేదా సంబంధిత వ్యక్తులు తక్షణమే జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయాన్ని సంప్రదించి, బాలసదనంలో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవచ్చునని జిల్లా సంక్షేమ అధికారిణి ఫ్లోరెన్స్ తెలిపారు. మరింత సమాచారం కొరకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయాన్ని సందర్శించాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతీబాలికా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# భీమునిపాదం రోడ్డు-సిహెచ్‌సి అభివృద్ధి కావాలి

## మంత్రులకు ఎమ్మెల్యే
## మురళీనాయక్ వినతి

*గూడూరు, జూలై 12, ప్రభాతవార్త*
మండలానికి కావాల్సిన అవసరాల గురించి అసెంబ్లీలో మాట్లాడడమే కాదు వాటిని సాధించేందుకు మంత్రుల చుట్టూ కూడా తిరుగుతూ మంజూరు కోసం కృషి చేస్తున్నారు మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్. మండలంలోని సీతానాగారం శివారు కొమ్ములవంచ సమీపంలోని అటవీప్రాంతంలో ఉన్న భీమునిపాదం జలపాతం ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా సందర్శకులు ఆ ప్రాంతానికి చేరుకునే విధంగా రోడ్డు సౌకర్యాన్ని మెరుగుపరచడం కోసం చర్యలు తీసుకోవాలని ఇటీవల అసెంబ్లీ వేదికగా ఎమ్మెల్యే మురళీనాయక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. దానిని అంతటితో వదిలేయకుండా రోడ్డు మంజూరుకు చర్యలు తీసుకోవాలని శనివారం ఎస్సీఎస్టీ మైనారిటీ దివ్యాంగుల సంక్షేమశాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్‌ను ఎమ్మెల్యే కలిసి వినతిపత్రం అందజేసారు. ఎజెన్సీ ప్రాంతంగా ఉన్న గూడూరు మండలంలోని భూపతిపేట నుండి సీతానాగారం,



కొమ్ములువంచ, భీమునిపాదం మీదుగా గూడూరు వరకు రోడ్డు నిర్మాణం మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేసారు. ఇప్పటికే శిథిలదశకు చేరుతున్న ఈ రోడ్డు అభివృద్ధి వల్ల జలపాతం వద్దకు వెళ్లే సందర్శకులకు ఉపయోగకరమే కాకుండా ఆ మార్గంలోని గ్రామాల వాసులకు కూడా ఇది ప్రయోజనకరంగా ఉంటుందని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఇదిలా ఉండగా అదేరోజు రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కూడా కలిసిన ఎమ్మెల్యే గూడూరు సిహెచ్‌సిని 30 పడకల ఆసుపత్రి నుండి 50 పడకలకు అభివృద్ధి పరిచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞాపన పత్రం అందజేసారు. కాగా ఎమ్మెల్యే వినతులకు సానుకూలంగా స్పందించిన మం త్రులు వీలైనంత త్వరలో వీటి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెలే ్య క్యాంపు కార్యాలయ వర్గాలు తెలిపాయి.

# కెమిస్ట్రీకి ఉజ్వల భవిష్యత్తు

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 12 ప్రభాతవార్త :*



కాకతీయ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి అమెరికాలో సీనియర్ శాస్త్రవేత్తగా పనిచేస్తున్న డాక్టర్ నీలారపు రఘుపతి యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎంఎస్సీ కెమిస్ట్రీ విద్యార్థులతో కెమిస్ట్రీ విషయ పరిజ్ఞాన అవగాహన సదస్సు శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘుపతి విద్యార్థులను ఉద్దేశించి కెమిస్ట్రీకి ఉజ్వల భవిష్యత్తు ఉందని, కెమిస్ట్రీలో విషయ పరిజ్ఞానము, ప్రయోగ నైపుణ్యం, టెక్నాలజీలో పట్టు సాధిస్తే తప్పకుండా కెమిస్ట్రీలో శాస్త్రవేత్తలు అయ్యే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకర జ్యోతి , డిపార్ట్మెంట్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# సమాజ సేవలో ఫోరెన్సిక్ వైద్యుల పాత్ర ప్రధానం

## విభాగాదధిపతి డాక్టర్ లక్ష్మణ్ రావు

*జూలై 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



నేర నిరోధం లోగాని, విచారణలో గాని ఫోరెన్సిక్ నిపుణులు సమాజానికి ఎంతో సహాయకారిగా ఉండి వారి సేవలను అందిస్తారని తెలంగాణ ఫోరెన్సిక్ మెడిసిన్ జనరల్ సెక్రెటరీ మరియు కాకతీయ వైద్య కళాశాల ఫోరెన్సిక్ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ లక్ష ్మణరావు అన్నారు. కాకతీయ వైద్య కళా శాల ఎన్ఆర్ ఐ భవన్లో రెండు రోజుల రాష్ట్ర స్థాయి సదస్సు ముగింపు ఆదివారం సాయంత్రం జరిగింది. ముగింపు ఉపన్యాసం చేస్తూ డాక్టర్ లక్ష ్మణ్ రావు... నేరం జరిగిన ప్రదేశం లో ఆధారాల సేకరణ, నేర సంబదీకుల భౌతిక ఆధారాల సేకరణ, కోర్టుల్లో జరిగే విచారణ ప్రక్రియలో సహాయం అందించడం ద్వారా ఫోరెన్సిక్ వైద్యులు తమ సేవలను సమాజానికి అందిస్తారన్నారు. కొన్ని ప్రత్యేక సందర్భాలలో నేరాలను నిరోధించే ప్రక్రియలో కూడా ఈ నిపుణులు తమ సేవలను అందిస్తారని కొనియాడారు. రెండు రోజులపాటు జరిగిన చర్చ సమావేశాల ద్వారా నైపుణ్యాలను పెంచుకున్న వైద్యులు తమ సేవలను మరింతగా అందించాలని పిలుపునిచ్చారు. సదస్సుల్లో కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్య, ఫోరెన్సిక్ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అభిజిత్ సుబేదా, ఉస్మానియా ఆస్పత్రి ఫోరెన్సిక్ వైద్యవిభాగాధిపతి డాక్టర్ శ్రీధరరాచారి, గాంధీ ఆస్పత్రి వైద్య విభాగాధిపతి డాక్టర్ కృపాసింగ్, మేజర్ డాక్టర్ నవీన్, కాకతీయ మెడికల్ కళాశాలతో సహా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వచ్చిన ఫోరెన్సిక్ డాక్టర్లు పాల్గొన్నారు. అనంతరం ఫోరెన్సిక్ డాక్టర్ల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించి పలు నిర్ణయాలు తీసుకున్నారు.

# ప్రైవేటు పాఠశాలలపై తప్పడు ఆరోపణ సరికావు

*నెక్కొండ, జులై 12, ప్రభాతవార్త*



ప్రైవేటు పాఠశాలలపై వస్తున్న తప్పుడు ఆరోపణలు సరికావని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు చల్లా నాగార్జున్‌రెడ్డి అన్నారు. శనివారం ట్రస్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై ట్రస్మా తరుపున అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కార్పొరేట్ సంస్థలకు ధీటుగా విద్యాబోధన జరుగుతోందని ఆయన తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు విక్రయించే అధికారం ప్రభుత్వం కల్పించిందని ఆయన పేర్కొన్నారు. కొంత మంది వ్యక్తులు స్వార్థ్యపూరిత అసత్యపు ఆరోపణలు చేస్తూ పాఠశాలల ప్రతిష్టకు భంగం కలిగించడం సరైనది కాదని, ఆధారాలు లేని ఆరోపణలు చేసిన వారిపై ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు. ప్రైవేటు పాఠశాలల యజమానులు చల్లా యాకుబ్‌రెడ్డి, శ్రీరాముల నాగేశ్వర్‌రావు, గోపు థామస్‌రెడ్డి, అశోక్‌కుమార్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.